నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
20 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# బాబోయ్ బియ్యం కొనలేం...!!

బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొంతమంది బియ్యం వ్యాపారులు మార్కెట్లో కొరత సృష్టించి ధరలు అనూహ్యంగా పెంచుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఏడాది మన జిల్లాలో పండిన వరి ధాన్యం పెద్ద ఎత్తున పోరుగు రాష్ట్రాలకు తరలిపోయినట్లు దీనివల్ల మార్కెట్‌లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలు తరిగిపోతుండటంతో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి. సన్నరకాలు కిలో బియ్యం ధర టోకు మార్కెట్‌లో కిలో రూ.54 నుంచి రూ.58 వరకు విక్రయిస్తున్నారు. టోకు మార్కెట్‌లో బీపీటీ పాత బియ్యం కిలో రూ.55, కొత్తవి రూ.52, హెచ్ఎంటీ రకం కిలో రూ.56, జేజీఎల్ కిలో రూ.57 వంతున అమ్ముతున్నారు. టోకు వ్యాపారుల నుంచి రిటైల్ వ్యాపారులు వినియోగదారులకు అమ్మేసరికి కిలోకు రూ.2 నుంచి రూ.4 వరకు పెంచి విక్రయిస్తున్నారు. కొన్ని రకాలు వివిధ బ్రాండ్ల పేరుతో కిలో రూ.61కు విక్రయిస్తున్నారు. సాధారణ రకాల బియ్యం కిలో రూ.52 ధర పలుకుతుండటంతో సామాన్యులు కొనుగోలు చేయలేక అల్లాడిపోతున్నారు. మార్కెట్‌లో ధాన్యం నిల్వలు తరిగిపోవడం, సన్నరకాల బియ్యం కొరత ఉండటంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. చేబ్రోలు ప్రాంతానికి చెందిన మిల్లు యజమాని ఒకరు మాట్లాడుతూ మిగతా 3వ పేజీలో



**బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు బియ్యం కొనుగోలు చేయాలంటే కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధర విపరీతంగా పెరుగుతోంది. ప్రస్తుతం రైతుల దగ్గర ధాన్యం లేదు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారులు వాటిని నిల్వచేసి మార్కెట్లో మాంద్యం సృష్టించడంతో బియ్యం రేటు పెరుగుతోందని చెబుతున్నా రు. పెరుగుతున్న బియ్యం రెండు కంట్రోల్ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. దీనికి తోడు మార్కెట్‌లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలు తరిగి పోతుండటంతో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయనే వాదన కూడా ఉంది...**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక
సూర్య బ్యూరో

- అన్ని రకాలు కిలో రూ.50 పైనే
- పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన ధాన్యం
- వ్యాపారుల వద్ద ధాన్యం నిల్వ
- పాత బియ్యం పేరుతో మోసం
- బ్రాండ్ల పేరుతో బియ్యం విక్రయం
- పాలిష్ చేసి చౌక ధరల బియ్యం బీపీటీల్లో కల్తీ

## ప్రైవేటు మైనింగ్ రాయల్టి పై.. అధికార పార్టీలోనే

# అసంతృప్తులు..!!



- మైనింగ్ రాయల్టీ వసూళ్ళ నుంచి తప్పుకున్న మైనింగ్‌శాఖ
- లీజులతో పాటు.. రాయల్టీ వసూల్ కూడా ప్రైవేటు పరం
- రూ.252 కోట్లకు దక్కించుకు ఏఎంఆర్ ఇండియా కన్‌స్ట్రక్షన్స్
- ఎన్నికల వేళ ఈ సమస్య లేమిటీ అంటోన్న నేతలు
- అమ్మఒడి.. విద్యాదీవెన పథకంలో మార్పులపై తలనొప్పి




**అకమ్రార్కులకు చెక్ పడింది. మైనింగ్ రాయల్టీ రూపంలో ఏటా కోట్లాది రూపాయలు నష్టపోతున్న ప్రభుత్వం అక్రమార్కులకు చెక్ పెట్టేందుకు మైనింగ్ లీజులు, రాయల్టీ వసూళ్ళు గుంప గుత్తగా ప్రైవేటు సంస్థకు ఇచ్చేసింది.రెండేళ్ళ కాల వ్యవధిని పరిగణలోకి తీసుకుని నిర్ధిష్ట పైకము తీసుకుని మైనింగ్ రాయల్టీ వసూళ్ళను ప్రైవేటు సంస్థకు దారాదత్తం చేసింది. ఈనేపధ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి సక్రమంగా మైనింగ్ రాయల్టీ చెల్లిస్తే మైనింగ్ శాఖకు ఏటా సుమారు రూ. 350 కోట్లు నుంచి రూ. 400 కోట్లు వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా జిల్లాలోనే పల్నాడు జిల్లానుంచి అధిక ఆదాయం మైనింగ్ శాఖకు వస్తుంది.కాగా ప్రభుత్వం తీసుకొచ్చిన నిర్ణయం మంచిదే అయినప్పటికీ ఎన్నికలు మరో 5 మాసాలు మాత్రమే ఉన్న తరుణంలో ఇలాంటి మార్పులు తీసుకురాకూడదన్న భావన నేతలలో వ్యక్తమవులోంది. అదే విధంగా అమ్మఒడి, విద్యాదీవెనలో తీసుకొచ్చఇన మార్పులు కూడా పేరెట్సును తికమక పెడుతోంది. దీంతో ప్రభుత్వ నిర్ణయాలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.**

నేటిదిన పత్రిక సూర్య
బ్యూరో, పల్నాడు జిల్లా

అకమ్రార్కులకు చెక్ పడింది. మైనింగ్ రాయల్టీ రూపంలో ఏటా కోట్లాది రూపాయలు నష్టపోతున్న ప్రభుత్వం అక్రమార్కులకు చెక్ పెట్టేందుకు మైనింగ్ లీజులు, రాయల్టీ వసూళ్ళు గుంప గుత్తగా ప్రైవేటు సంస్థకు ఇచ్చేసింది.రెండేళ్ళ కాల వ్యవధిని పరిగణలోకి తీసుకుని నిర్ధిష్ట పైకము తీసుకుని మైనింగ్ రాయల్టీ వసూళ్ళను ప్రైవేటు సంస్థకు దారాదత్తం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా చర్యలు కూడా తీసుకుంది.ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లాలో ఉన్న మైనింగ్‌కు సంబంధించి మైనింగ్ రాయల్టీని సక్రమంగా చెల్లిస్తే సుమారు రూ.350 కోట్ల నుంచి 450 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉంది. ఈనేపధ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి సుమారు రెండేళ్ళ వ్యవధి కాలంలో సుమారు రూ.252 కోట్లకు ఏఎంఆర్ ఇండియా కన్‌స్ట్రక్షన్ గ్రూపు చేజిక్కించుకుంది.కాంట్రాక్టు దక్కిందే తడవుగా జిల్లాలో చెక్ పోస్టులను ఏృఆటు చేశారు. గతంలో రాయల్టి బిల్లులను నామ్‌కే వాస్తుగా పెట్టఇన మిల్లర్లఉ ఇప్పుడు పూర్తఇ స్థాయిలో బిట్లు పెట్టాల్సి వస్తుంది. అదే విధంగా రహదారులు నిర్మించాలంటే గ్రావెల్‌కు మిగతా 3వ పేజీలో

## పెళ్లి కూతురుకు బంగారపు తాళి బొట్టు, పట్టుచీర, సారె అందజేత



రెంటచింతల, మేజర్‌న్యూస్:: చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ అధినేత చింతలపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గోలీ గ్రామంలో ఆదివారం పెళ్లి కుమార్తెకు బంగారపు తాళి బొట్టు, పట్టుచీర, సారెను ట్రస్ట్ సభ్యులు అందజేశారు. రెంటచింతల మండలం గోలీ గ్రామంలో నివాసం ఉంటున్న కనకం ఆదినారాయణ( దత్తు) భారతి దంపతుల కూతురు, వధువు శరణ్య శ్రీ కి కల్యాణ కానుకని పురస్కరించుకొని బంగారపు తాళి బొట్టును ట్రస్ట్ సభ్యులు హరికృష్ణ, వీర రామాంజనేయ వర ప్రసాద్ లు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కనకం కుటుంబసభ్యులు చింతలపూడి సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా సాధికారత గురించి ప్రత్యేక అవగాహన



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ నందు మహిళా దినోత్సవం సందర్భంగా దిశ యాప్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు మహిళా సాధికారత గురించి మహిళా పోలీస్ విమల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు అనంతరం విద్యార్థులకు పలు రకాల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అద్వర్యంలో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 6వ రోజైన అదివారం మహిళా దినోత్సవం జరిగింది. యంగ్ మెన్ క్రిస్టియన్ అసోసియేషన్ (వై.ఎమ్.సి.ఎ) నిర్వహణలో కార్యక్రమాలు జరిగాయి. ఆ సంస్థ మాజీ అధ్యక్షులు చుక్కా విన్సెంట్ పాల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యురాలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డా. వై. మధులత హాజరయ్యారు. చరిత్ర సృష్టించిన మహిళల జీవిత చరిత్రలు చదవాలన్నారు. అవి ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉంటాయన్నారు. మదర్ థెరిస్సా, సావిత్రి బాయి పూలే, ఝాన్సీ లక్ష్మీ బాయి, ఇందిరా గాంధీ వంటి మహిళా మూర్తులను ఆదర్శంగా తీసుకువాలంటే, వారి జీవిత చరిత్రలు చదవాలని డా.మధులత వివరించారు. ఈ కార్యక్రమంలో చుక్కా విన్సెంట్ పాల్ తో పాటు, వై.ఎమ్.సి.ఏ. పట్టణ అధ్యక్షులు రామ్మోహన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సాహితీ వేత్తలు డా.పివి సుబ్బారావు, దార్ల బుజ్జిబాబు, గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి ఎమ్.నాగుల్ మీరా వలి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: భారతదేశపు మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలోని వివిధ వార్డులో ఉన్న ఇందిరా విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సత్తెనపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజు పాలు మాట్లాడు తూ ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి భారత దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. బ్యాంకుల జాతీ య కరణ, రాజభరణాల రద్దు చేయ డం ద్వారా దేశంలోని ప్రజలం దరూ సమానమే అని నిరూపించారు. గరీబి హటావో నినాదంతో దేశంలో పేదరికంను పారద్రోలి ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడటానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. 20 సూత్రాల కార్యక్రమం ద్వారా దేశంలో ఆర్థిక సమానత్వానికి పునాదులు వేసినారు. ఈ కార్యక్రమంలో పి సి సి కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ బాషా, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త లక్ష్మయ్య, టి రామ కృష్ణ, సేవాదళ్ నాయకులు సిద్ధల మోహన్ రావు, మంగళపురి శంకర్, జెట్టి శేఖర్, మైనారిటీ నాయకులు సుభాని, షేక్ హైదరాలి, కె సాం బశివరావు పాల్గొన్నారు.

# చరిత్రను తెలుసుకుంటేనే భవిష్యత్తుకు బాటలు వేసుకోగలము



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: గత చరిత్ర ఏమిటో తెలుసుకోకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోలేమని రచయిత పావులూరు సతీష్ అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రచయిత పావులూరి సతీష్ కుసన్మానం చేశారు. గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పుల్లారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సతీష్ మాట్లాడుతూ విద్యార్థులలో శోధనాత్మకత ఉండాలని కొత్త వాటిని తెలుసుకోవాలన్న ఆలోచన ఉన్నప్పుడే వారిలో విజ్ఞానం పెరుగుతుందన్నారు. మన చుట్టూ ఉండే విషయాలను తెలుసుకోవడంతో పాటు కొత్త కొత్త విషయాలను కూడా మనకందుబాటలో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అందుబాటులో ఉన్న గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మాచర్లకు ఎంతో గొప్ప చరిత్ర ఉన్నదని ఆ చరిత్ర మరుగున పడిపోతున్నడంతో చెన్నకేశవ స్వామి దేవాలయం గురించి పలు అంశాల గురించి పుస్తకాలు రాయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయ కులు జి కిరీటి రెడ్డి మాట్లాడుతూ మరుగున పడిపోతున్న అంశాలను బయటకు తీసుకువచ్చిన సతీష్ ను విద్యార్థుల ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకురాలు ఆయేషా సుల్తానా గ్రంధాలయ కమిటీ మెంబర్ శ్రీనివాసరావు, గ్రంథాలయ అధికారి ఫణీ, సంగీత విద్వాంసలు లాలూ సాహెబ్ పాల్గొన్నారు .

## కార్యకర్తలకు అండగా ఉంటా: బ్రహ్మారెడ్డి



మాచర్ల, మేజర్‌న్యూస్: కార్యకర్తలకు అండగా ఉంటానని తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. వైసీపీకి చెందిన సుమారు 45 కుటుంబాల వారు ఆదివారం బ్రహ్మారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. బ్రహ్మారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# చంద్రబాబు పై సజ్జల ది కుట్రపూరిత ఆరోపణ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఆరోగ్యం పై డాక్టర్లు ఇచ్చిన వైద్య నిర్ధారణకు వ్యతిరేకంగా ప్రజలను, ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ ఏ మాత్రం వైద్య పరిజ్ఞానం లేని సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రబాబు వైద్యం గురించి మాట్లాడటం కుట్ర పూరిత ఆరోపణ అని పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి, సీనియర్ న్యాయవాది పూజల వెంకట కోటయ్య పేర్కొన్నారు. సత్తెనపల్లి ప్రజా వేదిక లో ఆదివారం న్యాయవాదులు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. సజ్జల ప్రభుత్వానికి ఎటువంటి సలహాదారుడో వైకాపా ప్రభుత్వం చెప్పాలి. ప్రతిపక్ష నేతను తప్పుడు కేసులలో ఇరికించి ప్రాణాలను సైతం తీసే విధంగా ప్రవర్తించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. సజ్జల పదేపదే తప్పుడు ప్రకటనలు చేస్తున్నందున పదవికి అనర్హుడని తనపై సభా హక్కుల క్రింద చర్యలు తీసుకోవాలని, ఈ విషయమై సజ్జల పదవి నుండి తప్పుకోవాలి లేదంటే గవర్నర్ స్పందించి సజ్జల ని తొలగించాలని తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో లీగల్ సెల్ నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, కొల్లా వెంకటేశ్వరావు, బొక్క సంగీతరావు పాల్గొన్నారు

# కేసులకు భయపడం.. ప్రజా సేవే ధ్యేయం



రెంటచింతల,మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులకు భయపడబోమని, ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తామని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. రెంటచింతలలోని మోదుగు కల్యాణ మండపంలో గత సాయంత్రం జరిగిన టీడీపీ-జనసేన పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెదేపాకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారని, దీనికి మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు.తెదేపా- జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధితో పాటు, సంక్షేమం పరుగులు పెడుతుందని,ఆ దిశగా ఉభయ పార్టీ కార్య కర్తలు, నేతలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియో జకవర్గంలో పోలీసులు,వైకాపా నాయకులు ఎలాంటి ఇబ్బందులకు గురిచేసినా అధైర్యపడొద్దని, మరో నాలుగు నెలలు ఓపిక పడితే తగిన ప్రతిఫలం పొందుతామని శ్రేణులకు ధైర్యం చెప్పారు. సమావేశంలో మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, రాజారెడ్డి, సుమంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లయ్య యాదవ్, టిడిపి సీనియర్ నేత శివయ్య పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రి విడుదల రజిని



చిలకలూరిపేట మేజర్ న్యూస్ చిలకలూరిపేట నియోజకవర్గంలోని 27 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 27 లక్షల 88 వేలరూపాయలు విలువైన సి.యం. రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని ఆదివారం స్థాని పార్టీకార్యాలయంలో అందజేశారు. యడ్లపాడు గ్రామానికి చెందిన కారుచోళ శ్రీనివాస్ కి 5 లక్షల రూపాయలు గణపవరం కి చెందిన నాగిశెట్టి శ్రీనివాసరావు కి 1లక్ష 20 వేల రూపాయలుచిలకలూరిపేట పట్టణానికి చెందిన దాసరి ప్రసాద్ కి 1 లక్ష 50 వేల రూపాయలుయడ్లపాడు మండలం కొండవీడు గ్రామానికి చెందిన షేక్ షహనాజ్ కి 2 లక్షల 10 వేలరూపాయలుయడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన బాపతు బాలకృష్ణ రెడ్డి కి 1 లక్ష 10 వేల రూపాయలు.

## ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవం



వినుకొండ, మేజర్‌న్యూస్: ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవం సందర్భంగా స్థానిక తిమ్మాయపాలెం రోడ్డులోని ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాయపాలెం డిజిటల్ అసిస్టెంట్ కొల్లి శివ , మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ప్రభాకర్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగు దొడ్డిని ఉపయోగించాలి, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి కుటుంబం మరుగుదొడ్డి ని నిరం తరం పరిశుభ్రంగా ఉంచుకో వాలి, బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయరాదని, ప్రతి ఒక్కరూ భోజనానికి ముందు మరియు మల విసర్జన తర్వాత మీ చేతులను తప్పనిసరిగా సబ్బుతో మూడు నిమిషముల పాటు శుభ్రపరుచుకోవాలి అని అన్నారు. అవగాహన కల్పించి విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఘన వ్యర్థాలను డస్ట్ బిన్ లోనే వేద్దాం, అపరిశుభ్రత నివారిద్దాం, పరిసరాలు పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రత, పరిసరాలు పరిశుభ్రం రోగాలు బహు దూరం,శుభ్రం ఎక్కడ ఉంటే ఆరోగ్యం అక్కడ ఉంటుంది, అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ కొల్లి లక్ష్మి కుమారి , మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## బొమ్మలు చూస్తూ అక్షరాలు నేర్చుకోండి: స్రవంతి



పెదకూరపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఎనిమిదవ అంగన్వాడి సెంటర్లో ప్రీ స్కూల్ విద్యార్థులకు బొమ్మలు చూపిస్తూ అక్షరాలు పలికేలా అంగన్వాడి కార్యకర్త స్రవంతి విద్యార్థులతో పలికించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలల్లో చిన్నారులకు పాలు గుడ్డు బలమైన ఆహారం అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామని ఆమె తెలిపారు. అంగన్వాడి పాఠశాలల్లో 01 నుండి 03వరకు ప్రీ పాఠశాల ఉంటుందని అన్నారు.

## ప్రైవేటు మైనింగ్ రాయల్టి పై.. అధికార పార్టీలోనే అసంతృప్తులు..!!

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి స్థాయి రాయల్టి చెల్లించాలి. దీంతో కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. సాఫీగా పోతున్న నావకు అడ్డుతగిలితే ఏ విధంగా ఉంటుందో మిల్లర్లు, మైనింగ్ యజమానులు ఇబ్బందులు ఎదుర్కుఉంటున్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక నివర్గాలలో అనేక ఖనిజం ఉంది ఆయా ప్రాంతాలలో చెక్ పోస్టులను ఏర్పాడు చేశారు. చిన్న లోపమున్నా లోడు వాహనాలను నిలిపి వేస్తున్నారు. ఈ సమస్యతో నియోజకవర్గంలోని ఎమ్మెల్యే ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది.

**పల్నాడు జిల్లాలో 170 మైనింగ్ లీజులు:**

పల్నాడు జిల్లా వ్యాప్తంగా సుమారు 170 మైనింగ్ లీజులు ఉన్నాయి. వాటిలో 161 మైనింగ్ మినరల్స్ ఉండగా, మేజర్ మినరల్స్ 9 ఉన్నాయి. సిమెంట్ పరిశ్రమలకు సంబంధించిన మేజర్ మినరల్స్ మైనింగ్ సెస్సుఒకటీ రెండు మినహా మిగిలిన అన్నీ పరిశ్రమదారులు సక్రమంగానే మైనింగ్ సెస్సు కడుతున్నారు. అదే విధంగా మైనర్ మైనింగ్ లీజులు తీసుకున్న వారు చాలా మంది మైనింగ్ వర్కులో లేకపోవడంతో మైనింగ్ సెస్సును కట్టడంలేదు. ఉన్నవారు కూడా సకమ్రంగా సెస్సులు కట్టడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అధికంగా మైనింగ్ శాఖ పర్యవేక్షణ లేకపోవడంతో అక్ర మార్కులు విచ్చల విడిగా అక్రమాలకు పాల్పడుతున్నారు. టన్నుల కొద్ది సరుకులు పంపిస్తున్నా వారు చెల్లించే సుస్సు మాత్రం 10 టన్నులకే చెల్లిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా అధికారులు లేకపోవడంతో వారి పరిస్థితి మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లింది. దీనిని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం ప్రైవేటే సంస్థలకు మైనింగ్ సెస్సును కాంట్రాక్టు పద్దతిలో ఇచ్చారు.

**రూ. 350 కోట్లు నుంచి రూ.400 కోట్లు ఆదాయం దిశగా అడుగులు:**

ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఏటా రూ. 200 కోట్లు ఆదాయం సమకూర్చుంటున్న మైనింగ్‌శాఖ గత ఏడాది జిల్లాలో రూ.300 నుంచి రూ.350 కోట్ల వరకు ఆదాయాన్నఇ తీసుకురావాలన్న భావనకు వచ్చింది. ఈమేరకు లక్ష్యాన్ని కూడా నిర్ధేశించుకున్న తరుణంలో ప్రభుత్వం ప్రైవేటేకు ఇవ్వఆలని నిర్ణయించడం జరిగింది. కాగా ఏడాదికి 350 కోట్లు తీసుకు రావాలన్న భావనలో మైనింగ్ శాఖ ఉండగా, ప్రభుత్వం మాత్రం రెండేళ్ళ వ్యవధికి రూ.252 కోట్లుకు ఇవ్వడంతో అతి తక్కువగా ఇచ్చినట్లు భావిస్తున్నారు. కాగా జిల్లాను పరిగణలోకి తీసుకుంటూ నెలకు ఒక్క పల్నాడు జిల్లానుంచి రూ.29 కోట్లు, గుంటూరు నుంచి రూ.10 కోట్లు వస్తున్నట్లుగా సమాచారం ఉంది. అంటే నెలకు సుమారుగా రూ40 కోట్లు వసుతండగా ఏడాదికిరూ.480 కోట్లు ఆదాయం వస్తున్నట్లుగా గణాంకాలు చెపుతున్నాయి. ఈనేపధ్యంలో రెండేళ్ళకు ప్రభుత్వం కాంట్రాక్టు రూ.252 కోట్లుగా ఉంది. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైదేనని కొందరు వ్యాఖ్యాని స్తుండగా.. ప్రభుత్వం ఇసుక మాదిరిగానే మైనింగ్ సెస్సును ఇచ్చి లబ్ది పొందాలని చూస్తుందన్న భావనను వ్యక్తం చేస్తున్నారు.

**అమ్మఒడి, విద్యాదీవెన పథకం ప్రక్రియలో మార్పు:**

ప్రభుత్వం పథకాలలో మార్పులను ఎప్పటి కప్పుడు తీసుకొస్తుంది. గతంలో తల్లుల ఖాతాలో మాత్రమే డబ్బు పడేది. అయితే ప్రభుత్వం ఇస్తున్న డబ్బు పిల్లకూడా తెయకుండా వారికి ఏమాత్రం తల్లిదండ్రులే ఖర్చు చేస్తున్నారన్న భావనతో కొత్త నిర్ణయం తీసుకున్నఆరు. ఈసారి ఎకౌంట్లలో డబ్బు పడాలంటే తల్లి, విద్యార్ధి జాయింట్ అకౌంట్ ఉండాలన్న నిబొంధ్రంధన పెట్టినల్లు గా చెపుతున్నారు. దీంతో సరికొత్త తలనొప్పులు వస్తున్నాయి. ఇప్పుడు ఎకౌంట్ నంబర్ మాటంతో పాటుగా బ్యాంకులకు రెండు రోజులు సెలవు పెట్టుకుని ఖాతాలు తీయాల్సి వస్తుందన తవ్రంగా భాద పడుతున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**గురజాల, మేజర్ న్యూస్ :** చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని గుంటూరు జిల్లా వారు మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురజాల పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరమును గురజాలకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.మధుకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరం నందు కంటి సమస్యలతో బాధపడుతున్న 421మంది రోగులకు కంటి పరీక్షలతో పాటుగా బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి వీరిలో 220 మంది రోగులను కంటి శుక్లముల శస్త్ర చికిత్సల నిమిత్తం పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ శిబిరం నందు శంకర కంటి ఆసుపత్రి చెందిన కంటి వైద్య నిపుణులు వైద్యులు డాక్టర్ సోనాలి బెహరా, డాక్టర్ దీక్ష గుప్తా గార్లతో పాటుగా చల్ల గుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్, బండారు చిరంజీవి, చల్లగుండ్ల నాగేశ్వరరావు, అక్కినపల్లి సైదులు, గూడూరి జానకిరామ్, తన్నేటి బుజ్జిబాబు, సూది రెడ్డి చిన్న లక్ష్మయ్య, చల్లగుండ్ల రామకృష్ణ, చల్లా శ్రీకాంత్ పాల్గొన్నారు. వీరితో పాటుగా శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ సైదులు, పారామెడికల్ స్టాప్ వాగ్దేవి కళాశాలకు చెందిన విద్యార్థులు మరియు గురజాల పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన యువత పాల్గొని తమ వంతుగా స్వచ్ఛందంగా సేవలందించారు ప్రజలందరూ పాల్గొని ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపరుచుకున్నారు.

# అభివృద్ధిని నిల్ అవినీతి ఫుల్

- వైకాపాలలో ప్రజలకు కష్టాలు
- మొహమ్మద్ నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ రాష్ట్ర పార్టీ కార్యాలయం ఆదేశాల మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గం లో రెండవ రోజు అద్వానా స్థితిలో ఉన్న రోడ్లపై టిడిపి గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో జనసేన సమన్వయ కమిటీ ఇన్చార్జ్ నేరాల సురేష్ ఆధ్వర్యంలో స్థానిక పొన్నూరు రోడ్ లోని ట్యాంకులు వద్ద అద్వానంగా ఉన్న రోడ్ల దగ్గర వినూత్న రీతిలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు నిరసనవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఘనకార్యం చేశారని చెప్పి జగన్మోహన్ రెడ్డి అవసరం ఉందో ఒక్కసారి రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చినందుకా రాష్ట్రంలో రాష్ట్రానికి సంజీవినిగా ఉన్నటువంటి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయనందుకా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పూర్తిగా రూపుమాపణ నందుకు లేకపోతే అభివృద్ధికి సూచిక ఉన్నటువంటి అమరావతిని నాశనం చేయడానికి లేకపోతే దేనికి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి ఈరోజు రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క చట్టం మట్టి ఏలినటువంటి దద్దమ్మ ప్రభుత్వం ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం



ముఖ్యంగా ఎక్కడో కాదు గుంటూరు తూర్పు నియోజకవర్గంలోప్రధాన రహదారిగా ఉన్నటువంటి పొన్నూరు రోడ్డు దుస్థితి ఈ విధంగా ఉంది. ముఖ్యంగా 6.5 కోట్ల రూపాయలతో గాంధీ పార్క్ అభివృద్ధి చేశా అంటున్నారు నిజంగా మీకు చిత్తశు ద్ధి ఉంటే ప్రజాధనాన్ని మీరు దుర్వినియం చేయలేదని ఒక్కసారి స్వామి దేవస్థానం కొచ్చి మీరు ప్రమాణం చేయాలని మేయర్ గారికి నేను సూటిగా ప్రశ్నిస్తా ఉన్నానని నిజంగా చిత్తశుద్ధి అవినీతి జరగలేదు గాంధీ పార్క్ లో ఎక్కడ కూడా లోపాయి కారీగా రూపాయి మేము అవినీతి పాల్పడలేదు అని చెప్పి మీకు ఆరాధ్య దేవుడైనటువంటి వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చి ఒట్టేసి ప్రమాణం చేసి ఈ నగర ప్రజలకు చెప్పాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నానని తెలియచేసారుఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు యల్లావుల అశోక్, ముప్పవరపు భారతి, పోతురాజు సమత, ఉస్మాన్, జమీర్, కరీముల్లా, రఫీ, కొనకల్ల సత్యం, శ్రీను నాయక్, కొత్తూరు వెంకట్, మహంకాళి నరసింహారావు, పద్మావతి,గుడిపల్లి వాణి, మువ్వా శైలజ, ఖలీల్, నరేంద్ర, ఖలీల్, ఉప్పుటూరు వెంకటేష్, బట్ట రాజా, అన్వర్,ఫరూక్, మరియు జనసేన నాయకులులి:- ఆళ్లహరి సోమిశెట్టి నవీన్, చిరంజీవి, సోమి ఉదయ్ కుమార్ గారు, సుధా నాగరాజు, తోటకార్తీక్, జనగాం మల్లేశ్వరి, బొమ్మ కంటి కవిత, అయూబ్ ఖాన్, మహమ్మద్ భాషా,గడదాసు అరుణ, సేలం మోహన్, నెల్లూరు రాజేష్, బందెల నవీన్ బాబు, పులిగడ్డ గోపి, మహంకాళి శ్రీనివాసరావు, బొందిలి నాగేంద్ర సింగ్, ఫణి కుమార్ శర్మ, మరియు వీర మహిళలు శ్రీ ఆశ, పాకనాటి రమాదేవి, పలు డివిజన్లో అధ్యక్షులు, గద్దం రోశయ్య, పులిగడ్డ నాగేశ్వరరావు, జడ సురేష్, ఏడుకొండలు, తోటపల్లి శాంతి కుమార్, షేక్ రజాక్, మాధవ్ శేఖర్, గుండ్రెడ్డి అనిల్, పసుపులేటి నరేష్, గాజుల రమేష్, సయ్యద్ షర్ఫుద్దీన్, టీడీపీ జనసేన నేతలు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో సత్తా చూపాలి : తులసి రెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని రాబోవు ఎన్నికలలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తమ సత్తా చూపి ఓడించడం తథ్యమని రాజ్యసభ మాజీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీ ఆదివారం రాజమండ్రిలో హెూటల్ జగదీశ్వరి హాలులో స్థానిక ప్రభుత్వాల సాధికారతపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ప్రసంగిస్తూ ఐదు వేల సంవత్సరాల క్రితం నుండి కొనసాగుతున్న గ్రామీణ పంచాయతీ వ్యవస్థను నేటి వైకాపా ప్రభుత్వం నిర్జీవంగా మార్చిందన్నారు. పంచాయతీ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిందన్నారు. ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నికైన సర్పంచులకు నిధులు, విధులు, అధికారాలు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు ప్రసంగిస్తూ గ్రీన్ అంబాసిడర్ల జీతాలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం మానివేసి పంచాయతీలపై భారం మోపుతుందన్నారు. సచివాలయాల ద్వారా వచ్చే ఆదాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటూ వాటి నిర్వహణ వ్యయాలను పంచాయతీలపై మోపడం దారుణం అన్నారు 3.6 కోట్ల గ్రామీణ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానిక సంస్థల ప్రతినిధులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పాళ్ళ సుబ్బారావు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య భావాలను పౌర హక్కులను కాలరాస్తూ పరిపాలించడం శోచనీయమన్నారు. రాజ్యాంగ లోని 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలను పంచాయతీరాజ్ సంస్థలకు వెంటనే బదలాయించాలని డిమాండ్ చేశారు. మౌలిక వసతులు లేక గ్రామీణ వ్యవస్థ కునారులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు తాటి పాకమధు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమారి, నగర కార్యదర్శి మురళీధర్, సర్పంచల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కరుటూరి నరేంద్ర తదితరులు ప్రసంగించారు.

# బాబోయ్ బియ్యం కొనలేం..!!

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఎన్నడూ లేని ధరలు ఈసారి చూస్తున్నామన్నారు. అయినప్పటికీ నాణ్యమైన ధాన్యం నిల్వలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతేడాది నిల్వచేసిన వ్యాపారులకు పెద్దగా లబ్ధి చేకూరకపోవడంతో ఈసారి నిల్వలపై ఆసక్తి చూపలేదన్నారు. గ్రామాల్లోనూ రైతులు వద్ద నిల్వలు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. మూడు నెలలుగా ఇదేవిధంగా ఉందని చెప్పారు ఉమ్మడి గుంటూరు జిల్లాలో గతేడాది ఖరీఫ్ సీజన్, రబీ సీజన్‌లో ధాన్యం ఎక్కువగా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు తరలిపోయింది. అక్కడి వ్యాపారులు వచ్చి గుంటూరు జిల్లాలోని కృష్ణా డెల్టా ఆయకట్టు పరిధిలో విస్తారంగా పండిన సన్నరకాల ధాన్యం కొనుగోలు చేసి తీసుకెళ్లిపోయారు. ఇక్కడి మిల్లర్లు కూడా ఎక్కువగా నిల్వ చేయడానికి ఆసక్తి చూపలేదు. పల్నాడులో పెద్ద రైతులు ధాన్యాన్ని గోదాముల్లో, డెల్టాలో పురులలో నిల్వ చేసేవారు. ఈఏడాది నిల్వచేసిన రైతులు సంఖ్య బాగా తగ్గింది. దీనికితోడు ఖరీఫ్ సీజన్ పంట కోత సమయంలో వచ్చిన వర్షాల వల్ల ధాన్యం నాణ్యత దెబ్బతింది. దీంతో రైతులు అప్పట్లో అమ్ముకోవడానికే మొగ్గుచూపారు. రబీ సీజన్‌లో పల్నాడు జిల్లాలో పరిమితంగా వచ్చిన ధాన్యాన్ని తెలంగాణ వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేసి తీసుకెళ్లారు. దీంతో గత మూడు నెలలుగా ఇక్కడ ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఇప్పుడిప్పుడే కోతలు మొదలయ్యాయి. అక్కడి ధాన్యాన్ని తమిళనాడు, తెలంగాణ వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళ్లడానికి సిద్ధమయ్యారు. అక్టోబరు చివరి నాటికి తెలంగాణలో ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉంది. సాగర్ కాలువల కింద ఈసారి నీటి కొరతతో వరి సాగు బాగా తగ్గిపోయింది. గతంలో మాదిరి బోరుబావుల కింద మాత్రమే సాగులోకి వచ్చింది. డెల్టాలోనూ ఈసారి కొంత వరకు వరి సాగు విస్తీర్ణం తగ్గిందని వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల బట్టి తెలుస్తుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బియ్యం ధరలు మరింత పెరుగుతాయని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

**పాత బియ్యం పేరుతో మోసం**

పెరుగుతుండటంతో కొందరు వ్యాపారులు కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు. ప్రజలు ఎక్కువగా పాత బియ్యం తినడానికి ఇష్టపడటంతో కొత్త బియ్యంలో కొంత పాత బియ్యం కలిపి మొత్తం పాత బియ్యం బస్తాలు అని అమ్మేస్తున్నారు. పాత, కొత్త బియ్యానికి కిలోకు రూ.5 వరకు తేడా ఉండటంతో కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మార్కెట్‌లో వివిధ బ్రాండ్ల పేరుతో విక్రయిస్తున్న బియ్యంలోనూ కల్తీలు జరుగుతున్నాయి. రేషన్ బియ్యం పాలిష్ చేసి కొన్ని సన్నరకాల బియ్యంలో కలిపి విక్రయిస్తున్నారు. మిల్లు నుంచి బియ్యం బస్తాలు కొనుగోలు చేసే వ్యాపారులు కొందరు తూకంలోనూ తేడా చేస్తున్నారు. మొత్తం మీద బియ్యం ధరలు పెరగడంతో మోసాలు సైతం పెరుగుతున్నందున కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సత్తెనపల్లి నుండే పోటీ చేస్తా.. అసెంబ్లీలో అడుగుపెడతా: శివరాం



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన సత్తెనపల్లి గడ్డ... కోడెల అడ్డా... అనేది తథ్యమని సత్తెనపల్లి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం స్పష్టం చేశారు. ఇంటింటికి మీ కోడెల కార్యక్రమంలో భాగంగా నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం విస్తృతంగా పర్యటించారు.తమ అభిమాన నాయకుని కుమారుడు యువనేత డాక్టర్ కోడెల శివరాం తమ గ్రామంలోకి వస్తున్నారని తెలుసుకున్న ముస్లిం యువత అధిక సంఖ్యలో ఎదురెళ్లి మరి సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యువ నేత డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తాను పోటీలో ఉండడం ఖాయమని కోడెల అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కాక ప్రజాభిమానంతో గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టడం కూడా అంతే తథ్యం అన్నారు.ఊసరవెల్లి రాజకీయాలు, స్వార్థ రాజకీయాలు, కుల రాజకీయాలు చేసే నాయకుల్ల రోజుకో జెండా మోయడం కోడెల రక్తంలో లేదన్నారు. చంద్రబాబు నాయకత్వంలో, తెలుగుదేశం పార్టీ ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాసేవకు సిద్ధంగా ఉన్నానని యువ నేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ తీరును ఎండగడుతూ తెలుగుదేశం నాయకత్వాన్ని బలపరచాలని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.

## వైసీపీకి పోల్చడమే తెలుసు అభివృద్ధి తెలియదు, సత్యనారాయణ



నాదెండ్ల,మేజర్‌న్యూస్: కూల్చడం తప్ప అభివృద్ధి చేయటం చేతగాని ఈ జగన్ ప్రభుత్వ తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బండారి సత్యనారాయణ ఆదివారం సాతులూరు గ్రామం లో అసంపూర్తిగా ఉన్న డంపింగ్ యార్డ్ ఉదాహరణ డంపిగ్ యార్డ్ వినియోగించుకోవడం కూడా ప్రభుత్వానికి చేతకాదు- చిలకలూరిపేట టీడీపీ నేతల మండిపాటు మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలమేరకు నాదెండ్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ మండలం లోని సాతులూరు గ్రామములో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఏర్పాటైన డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిటం జరిగింది. ,మధ్యలోనే ఆగిపోయిన డంపింగ్ యార్డ్ పునర్నిర్మాణం చేపట్టాలని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా పట్టించు కోకుండా వాటి నిధులను నిర్వీర్యం చేయటం జరిగింది, సెల్ఫి ఛాలెంజ్ ద్వార ప్రభుత్వంనికి ఛాలెంజ్ చేశారు. గత 4 సవత్సరల ఉన్నవి కూల్చడం తప్ప ఈ ప్రభుత్వానికి కొత్తగా నిర్మించడం తెలియదని ప్రజల అవసరాలు కూడా గుర్తించ లేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

మాచర్ల, మేజర్‌న్యూస్: భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు మాచర్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధానిగా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా వారు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన మొట్టమొదటి ప్రధాని ఇందిరాగాంధీ అని అన్నారు. బ్యాంకుల జాతీయ కరణ నాడు ఇందిరాగాంధీ చేస్తే నేడు బిజెపి బ్యాంకులు ప్రైవేటీకరణ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

# చంద్రబాబు మోసగాడు-పవన్ కిరాయి కోటిగాడు






- వైయస్ జగన్ మాటతప్పడు- మడమతిప్పడు
- జగన్ ను ఓడించడం ఎవరి తరం కాదు
- గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో పటిష్టమైన వ్యవస్థ మనకుంది.
- ఈనెల 27న జరిగే సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి
- గృహసారథుల సమావేశంలో మంత్రి అంబటి

సత్తెనపల్లి రూరల్ , మేజర్‌న్యూస్ : సొంతగా పార్టీ పెట్టుకున్నావు.. పోటీ చెయ్యి. ..గెలువు. ముఖ్యమంత్రి కావాలని ప్రయత్నం చెయ్. అంతేగాని ఎవర్నో ముఖ్యమంత్రి చేయడానికి నువ్వు పార్టీ పెట్టటం ఏంటి? మోసగాళ్లకు మద్దతు ఇవ్వటం ఏంటి? ఇలా కనీస రాజకీయ అవగాహన లేని పవన్ లాంటి వ్యక్తిని నమ్మి ఆయన వెంట ఎలా వెళ్లాలో ఆలోచించమని... అడుగుతున్నానని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. చంద్రబాబు మాయల మరాఠీ అని, ఒక మోసగాడు అని..., పవన్ కిరాయి కోటిగాడని.., వీళ్లిద్దరూ కలిసినా జగన్ ఓడించడం ఎవరి తరం కాదని మంత్రి నిప్పులుచెరిగారు .ఆదివారం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నియోజకవర్గస్థాయి సచివాలయ కన్వీనర్ల ,గృహసారథుల ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఒక రాజకీయ పార్టీ ఇంకో పార్టీకి మద్దతు ఇవ్వాలంటే సహేతుక కారణాలుండాలన్నారు. చంద్రబాబు నాయుడు గత ఎన్నికల ముందు డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి ఇస్తానని ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి గద్దె నెక్కాడన్నారు. అధికారం చేపట్టాక హామీలను విస్మరించి, ప్రజలను వంచన చేశాడని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే హామీలను అమలు చేయటం మొద లుపెట్టారన్నారు. జగన్ 98 శాతం హామీలను అమలు చేసి చరిత్రలో నిలిచిపోయాడన్నారు. వైయస్సార్సీపీకి క్షేత్రస్థాయి నుండి బలమైన వ్యవస్థ ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులతో ఏ రాజకీయ పార్టీకి లేనంత పటిష్టమైన యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనకు అందించాడని వివరించారు. రానున్న నాలుగు నెలల్లో మీరందరూ క్రియాశీలకంగా పనిచేసి పార్టీని గెలిపించాలని కోరారు. సంస్కరణలు, సంక్షేమంతో పాటు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని ముఖ్యమంత్రి జగన్ చేరువ చేశారని గుర్తు చేశారు. ఈనెల 27 వ తేదీన సత్తెనపల్లి లో సామాజిక సాధికార ( బస్సు )యాత్ర జరుగుతుందన్నారు. యన్నాదేవి వద్ద నుండి పాదయాత్ర ప్రారంభమై తాలూకా సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ వైయస్సార్సీపి కార్యక్రమాలను, ప్రభుత్వ పథకాలను మంత్రి అంబటి సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు .ఇక్కడ అంబటిని అక్కడ జగన్ ను గెలిపించేందుకు మనమందరం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, నియోజవర్గ స్థాయి నాయకులు, మండల కన్వీనర్లు, వైయస్సార్సీపీ అనుబంధ విభాగాల బాధ్యులు ,సచివాలయ కన్వీనర్లు , గృహ సారథులు, తదితరులున్నారు

## జగన్ అసమర్థ పాలనకు అధ్వాన రోడ్లే సాక్ష్యం: ప్రత్తిపాటి,తోట రాజా రమేష్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: జగన్ అసమర్థ పాలనకు ఎక్కడికక్కడ అధ్వానంగా, గుంతలుగుంతలుగా మారిన రోడ్లే సాక్ష్యమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు , జనసేన పార్టీ నాయకులు తోటరాజ రమేష్ లు ధ్వజమెత్తారు. జగన్ చేసిన అభివృద్ధి వైకాపా సోషల్‌మీడియా పోస్టింగ్‌ల్లో తప్ప క్షేత్రస్థాయిలో కనిపించదనడానికి ఈ రోడ్ల దుస్థితే నిదర్శమన్నారు. 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' పేరిట రహదారుల దుస్థితిపై తెదేపా-జనసేన ఉమ్మడిపోరులో భాగంగా నిరసన చేపట్టారు. ప్రజా సమస్యలపై ఇరుపార్టీల తరపున క్షేత్రస్థాయిలో ఉమ్మడి పోరులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. చిలకలూరి పేట మండలంమద్దిరాల-గోపాలవారి పాలెం రహదారిపై ప్రత్తిపాటి పుల్లారావు, జనసేన నేత తోట రాజా రమేశ్ 2 కి.మీ.ల పాదయాత్ర చేసి నిరసన వ్యక్తం చేశారు. గుంతలుగా మారిన రోడ్డుపై ప్రత్తిపాటితో పాటు తెదేపా, జనసేన శ్రేణులు బైఠా యించి ధర్నా చేశారు. ఈ సంద ర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడుతూ ప్రజలు నమ్మి ఓటేసిన పాపానికి జగన్, మంత్రి రజిని చిలకలూరిపేట నియోజక వర్గంలో కనీసం 2కిలోమీటర్లు నడిచి వెళ్లేలేని దారుణ పరిస్థితులు తెచ్చారన్నారు గ్రానైట్ లారీల నుంచి వసూళ్లు తప్ప ఒక్క రోడ్డైనా బాగుచేద్దామన్న ఆలోచన చేయకపోవడం దుర్మార్గమన్నారు.

**జనసేన నాయకులు**

**తోట రాజా రమేష్ గారు మాట్లాడుతూ ..**

నాటి నుండి పవన్ కళ్యాణ్ గారు రోడ్ల దుస్థితిని ఎండగడుతూనే ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి 5కిలో మీటర్ల దూరం వెళ్ళాలన్న హెలికాప్టర్ లో వెళతారు ఎందుకు అంటే ఆంధ్రప్రదేశ్ లో ఈ గుంతల రోడ్లపై వెళ్ళటం ఇష్టం లేక , ఆనాడు జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు రోడ్లు ఎలా ఉన్నాయి, నేడు జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తే వాటి దుస్థితి ఏందని తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా "శ్రీవారికి పుష్పయాగం"



వినుకొండ, మేజర్‌న్యూస్: శ్రీనివాస్ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పుష్పాల ఊరేగింపు అనంతరం స్వామి వారికి పుష్పయాగం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య,తో పాటుగా కమిటీ సభ్యులు, అర్చకులు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఉదయం 7 గంటలకు శ్రీవారికి అర్చన, బాల భోగము, ఎనిమిది గంటలకు ద్రవ్యశుద్ధి ఆరా ధన మహోత్సవం, 8:45 నిమిషా లకు యాగశాల ప్రవేశం, రుత్విక్ వారణం, శ్రావణ నక్షత్ర. శ్రీవారి మూల మంత్ర హోమం బెంగళూరు నుండి ప్రత్యేకంగా తెప్పించిన 108 రకాల తామర పుష్పాలతో యాగం నిర్వహించారు. మరియు విశేషాల లక్ష్మీ హోమం సుదర్శన హోమం జరిపించారు 10:30 కు శ్రీవారికి విశేష అర్చన పుష్ప అర్చన ద్రవ్యశుద్ధి పుష్ప యాగం ప్రారంభం మధ్యాహ్నం ఒంటిగంటకు నివేదన నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణకార్తీక మసోత్సవం, శ్రావణ నక్షత్రం సందర్భంగా ఈ పుష్ప యాగం,తోపాటుగా అంతకుముందు హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సేవ సమితి ట్రస్టు ఆధ్వర్యం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న ఈ పూజ కార్యక్రమం లో భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని స్వామి సేవలు చేసి తరించారని అనంతరం దాదాపు 2000 మందికి పైగా అన్నసం తర్పణ కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రెడ్డి బంగారయ్య సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు కోశాధికారి కాళ్ళ రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారెటు : మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



తెనాలిరూరల్, మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఎన్ని హామీలు ఇచ్చి మరచారో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఒకసారి గుర్తితెచ్చుకో వాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారెటు అనే నినాదంతో తెదేపా, జనసేన పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో రోడ్లపై రూరల్ మండలం కొలకలూ రు గ్రామంలో రోడ్లపై బైఠాయించి నిరసన వ్యక్తపరిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సంద ర్భంగా ఆలపా టి రాజేంద్రప్ర సాద్ మాట్లాడు తూ గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారెటు అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేసే విధంగా ఈ నిరసన చేపట్టామ ని,జగన్మోహ న్ రెడ్డి ముఖ్యమం త్రి అయిన నాటి నుంచి ఎన్ని హామీలు ఇచ్చి మరచారో ఒక్క సారి గుర్తుచేసుకోవాలన్నారు. అఫడివిట్ ఏ విధంగా దాఖలు చేసాడో, ఎప్పటి లోగా రోడ్ల మరమ్మతులు పూర్తి చేస్తానని ప్రజలకు మాటిచ్చావో తెలపాలన్నారు.మాటతప్పని మడమతి ప్పని ఈ ముఖ్యమంత్రి ఎన్నిసార్లు మాటతప్పారో ప్రజలకు తెలియజేయాలన్నారు.గుంతల రోడ్లలో పడి ఎంతమంది మరణించారో ప్రజలకు తెలి యాలని తెదేపా, జనసేన ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం చేస్తున్నామన్నారు.2019 డిసెంబర్ నాటికి గుంతలు లేని ఆంధ్రప్రదేశ్‌ని చూస్తారని ముఖ్యమం త్రి అన్నాడని నాలుగేళ్లు పూర్తిఅయ్యి ఎన్నికలు సమీపిస్తున్న ఎలాంటి స్పందన లేదన్నారు.రోడ్ల మరమ్మతులకై రూ.280 కోట్లు ఖర్చు చేస్తామన్న లోకల్ ఎమ్మెల్యే కనీసం 280 పైసలు కూడా ఖర్చుపెట్టలేని విషయాన్ని నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులు చేయలేని ఎమ్మెల్యే తన తండ్రి సమాధికి దారి కొరకు రోడ్డు,నూతనంగా ఏర్పాటు చేసుకుంటున్న తన ఇంటికి రోడ్డు,కొలకకూరులో జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఉపయోగపడుతుం దని ఒక ఇటుకల ఫ్యాక్టరీ అధికారులు చేత లావా దేవీలు జరిపిన పరిస్థితి లోకల్ కే దాక్కుంతుంద న్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మంగళగిరిలో బీసీవై రాష్ట్ర కార్యాలయం ప్రారంభం



మంగళగిరి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యామ్నాయ పార్టీగా బీసీవై పార్టీ ఈ ఏడాది జులై 23వ తేదీన ఆవిర్భావి ఛ్చిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ అన్నారు. ఆదివారం గుంటూ రు జిల్లా మంగళగిరి నగరంలో ఏర్పాటు చేసిన బీసీవై రాష్ట్ర కార్యాలయాన్ని రామచంద్ర యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ నాలుగు మాసాలు రాష్ట్రవ్యా ప్తంగా విస్తృతంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రం విడిపోయాక అధికారం చేపట్టిన పార్టీలు రాష్ట్రాన్ని దోసుకు తిన్నాయని విమర్శిచారు. పార్టీ ని బలోపేతం చేస్తూ వైస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలపై పై పోరాటం చేస్తున్నాం.. వైస్సార్సీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి, మంత్రులు ఎమ్మెల్యేలు దోపిడీ చేస్తున్నారని రామచంద్ర యాదవ్ అన్నారు. విజయవాడ టు పులివెందుల వెళ్లి పోలీస్ స్టేషన్‌లో సీఎం జగన్ పై కేసు నమోదు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. జగన్ తో పాటు ఆ పార్టీ నేతలు అందరిపై కేసులు పెట్టి అక్రమాలకు అడ్డు కట్ట వేస్తామన్నారు. వచ్చే ఎన్నిక ల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి మా సత్తా చాటుతా మన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అన్ని కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 48 మంది అభ్యర్థులను తెలంగాణ రాష్ట్రంలో బీసీవై పార్టీ నుండి పోటీలో పెట్టడం జరిగిందన్నారు. టిడిపి జనసేన పార్టీలతో కలిపి పోటీ చేస్తారని మీడియా అడిగిన ప్రశ్నకు రామచంద్ర యాదవ్ సమాధానం ఇస్తూ రాష్ట్రములో ఏ పార్టీతో పొత్తు లేకుండా అన్ని స్థానాల్లో సింగిల్ గా పోటీ చేస్తామని ఆయన వివరించారు. పెద్దిరెడ్డి అధికారం ఉపయోగించు కొని చేసిన అవినీతి ని కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుం టుందన్నారు. చంద్రబాబు పై చర్య కక్ష సాదింపే నని 36 మందిని అరెస్ట్ చేయకుండా ఆయన ఒక్కరిని అరెస్ట్ చేయటం దారుణం అన్నారు. టీడీపీ భవిష్యత్ కి గ్యారెంటీ ఇచ్చి ఉంటే 2019 లో వైస్సార్సీపీ అధికారం లోకి వచ్చి ఉండేది కాదని అధికార ప్రతిపక్ష పార్టీలపై వ్యతిరేకిస్తున్న వారందరూ మా బీసీవై పార్టీ వైపు చూస్తున్నారని ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర అభివృద్ధి పథంలో తీసుకురావడానికి మా పార్టీ ఎంతో కృషి చేస్తుందని రామచంద్ర యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బీసీవై పార్టీ కార్యాల ప్రారంభోత్సవంలో రాష్ట్ర నలుమూ లల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చిన సీఎం జగన్ : అంబటి మురళీకృష్ణ



దివ్యాంగుడు అద్దంకి రామయ్య, గౌడపాలెం, వడ్లమూడి

చేబ్రోలు, మేజర్ న్యూస్ : చెప్పిన మాట చెప్పినట్లు, ఇచ్చిన హామీలను ఇచ్చినట్లు నిలబెట్టుకుని రాజకీ యాలలో విశ్వసనీయతకు చిరునామాగా, ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిగా సిఎం జగన్ మోహన్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని బజ రంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీ కృష్ణ పేర్కొన్నారు. మాట చెప్పడం చాలా తేలికైన పని అయితే నిలబెట్టుకోవడం ఎన్నో సవాళ్లతో కూడి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించా రు. బజ రంగ్ జగన్నామ సంక్షేమ సంవత్స రంలో భాగంగా చేబ్రోలు. మండలం వడ్లమూడి, గరువుపాలెం గ్రామాలలో ఆదివారం నేత్ర జ్యోతి ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని అంబటి మురళీకృష్ణ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. సంకల్ప శుద్ధి ఉం టేనే ఆ సంకల్పం కార్యరూపం దాల్చుతుందని, పేద ప్రజలందరి సంక్షేమాన్ని మహాసంకల్పంగా సీఎం జగన్ స్వీకరించి కార్యరూపంలోకి తీసుకు వస్తున్నారని కొనియాడారు. గొప్ప మనసున్న సీఎం జగన్ స్ఫూర్తితో గొప్పకార్యక్రమాలు చేపట్టాలని బజరంగ్ సంకల్పించిందని, నేత్ర జ్యోతి ద్వారా కంటి సమస్యలతో బాధపడే వారికి విముక్తిని కల్పించి వారి భవితవ్యాన్ని వెలుగులతో నింపడం జరుగుతోందన్నారు. గత నెలల కాలంలో 12 వేల మందికి పైగా ప్రజలకు నేత్ర పరీక్షలు చేయించి అవసరమైన వారికి కళ్ళజోళ్లను అందజేశామని చెప్పారు. ఈ శిబిరంలో టైకాన్ క్లినిక్స్, గుంటూరు వారి సహకారంతో గ్రామంలోని 105 మందికి ఫిజియోథెరఫి సేవలు అందించారు. నిపుణులైన డాక్టర్లను నాణ్యమైన పరికరాలను గ్రామాల వద్దకే తీసుకువెళ్లి అక్కడే పరీక్షలు జరిపి, తిరిగి 7 రోజుల్లో అక్కడే కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం నేత్ర జ్యోతి ప్రత్యేకతగా ఆయన అభివర్ణించారు. నేత్ర జ్యోతి వైద్య శిబిరానికి రెండు రోజులు ముందుగానే వడ్లమూడి పరిసర ప్రాంతాల్లో బజరంగ్ సేవా విభాగం బృందం పర్యటించి ఇంటింటి ప్రచారం చేపట్టి శిబిరానికి 917 మందిని రప్పించి కళ్ళజోళు ్ళ అందజేశారు.

# పిచ్చి పీక్ కు వెళుతున్న ప్రజలు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : ప్రజలలో ప్రేమలు అధికమవడంతో పిచ్చి పీక్. కు వెళుతుందని పలువురు నోట వినవొస్తుంది. పక్షులు మూగజీవాలకు సైతం పుట్టినరోజులు వేడుకలు జరుపుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు .గోమా తకు కుక్కలకు కూడా మనుషులతో పాటు శ్రీమంతం చేయడాన్ని విశేషంగా చెప్పుకుంటున్నారు .అదే విధంగా పుట్టినరోజు వేడుకలను పిల్లి, పంది, కోళ్లకు కూడా కొవ్వొత్తులు వెలిగించి సంబరాలు చేసుకోవడంతో ప్రజలలో పిచ్చి పీ క్ కు వెళుతున్నట్లుగా ఆ నోట ఈ. నోట విన వస్తుంది. ఇంట్లో తల్లి,తండ్రి, సోదరీ. సోదరుడు కష్టాల్లో ఉన్నప్పటికీ చలించని బంధు వులు నేడు ఆధునిక పోకడలతో విజ్ఞానాన్ని పెంచుకుంటూ, సమాజానికి మచ్చ తెచ్చే విధంగా కోళ్ళకి కుక్కలకు, పిల్లిలకు, పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం విడ్డూరంగా ఉందంటున్నారు.

# ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిద్దాం



పెదకాకాని మేజర్ న్యూస్ : భారతదేశ చరిత్రలో ఉక్కు మహిళగా పేరుగాంచి ఎన్నో విప్లవాత్మక సంస్కరణ లకు శ్రీకారం చుట్టి బడుగు బలహీ న వర్గాలకు మేలు కలగజేసి వారి హక్కులను సుస్థిరం చేసిన భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాం ధీ ఆశయాలను నేటి యు వత కొనసాగించా లని అవ సరం ఉందని పెదకా కాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి యల మందరావు పేర్కొ న్నారు ఆదివారం ఇందిరాగాంధీ 106వ జయంతిని పురస్కరించుకొని లూథర గిరి కాలనీలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం మరువలేని మహోన్నతమైన వ్యక్తిత్వం గల మహిళ ఇందిరా గాంధీ అని తన జీవితాన్ని తన కుటుంబాన్ని భారతదేశ అభివృద్ధికి అంకితం చేసిన గొప్ప వనిత అని అన్నారు దేశ రాజకీయాల్లో తనకంటూ సుస్థిర స్థానాన్ని సంపాదించుకొని దేశం నుండి పేదరికాన్ని ప్రాలదొలడానికి ప్రతి ఒక్కరికి కూడు గుడ్డ ఇల్లు అనే నినాదంతో భారతదే శాన్ని ముందుకు నడిపిన ధైర్యవంతురాలు ఇందిరా గాంధీ అని అన్నారు. భారతదేశ నిర్మాణంలో దీర్ఘకాలికమైన నిర్ణయాలు బ్యాం కుల జాతీయకరణ ఎన్నో క్రియాశీలకమైన చట్టాలు 30 సంవత్సరాలు ప్రధా నమంత్రిగా ఎన్నో సంస్కరణలు చేసి ప్రతిపక్షాల సైతం పొగిడే ఏకైక వ్యక్తి ఇందిరాగాంధీ అన్నా రు ఆమె ధైర్య సాహసాలకు మెచ్చి ఆనాటి మాజీ ప్రధాని వాజ్పేయి ఆమెను దుర్గాదేవిగా అభివర్ణించారు ఈరోజు బడుగు బలహీ న వర్గాలు సంతోషంగా ఉన్నారు అంటే ఇందిరాగాంధీ భారత ప్రధాన మంత్రిగా తీసుకున్న ఎన్నో కఠినమైన నిర్ణయాలు సంస్కరణలే కారణం 2024లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే తిరిగి ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అగతవరపాడు మాజీ సర్పంచ్ తుమ్మ చిన్న పోల్ రెడ్డి. కండెల నాగరాజు. బత్తుల దాసు. బొందల పాటి పెద్ద రంగయ్య. గిఫ్ట్ మహర్ . బట్టు దిలీప్. దారా రామ్మూర్తి పాల్గొన్నారు

# స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి నివాళులు



తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లి మండల పరిధిలోని ఉండవల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 106వ జయంతి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ కుర్రా పున్నారావు హాజరయ్యారు. శ్రీమతి ఇందిరా గాంధీ చిత్రపటానికి చైర్మన్ పున్నారావు, నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పున్నారావు మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువరానివన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు బొమ్మరెడ్డి శివసామిరెడ్డి, ఏలే హేమచంద్రరావు, సుధాకర్, శివ, ఆళ్లరాజు, కూర్మాల రాధిక, సిహెచ్ రాఘవరావు, పి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోడి దొంగలు వస్తున్నారు జరా జాగ్రత్త

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలో దొంగలు బెడద అధికమైన దంటు గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు ద్విచక్ర వాహనాలు, సైకిళ్లు పోతున్నాయని వాహన యజమానులు లబోదిబోమంటు0డగా నేడు కోళ్ల పెంపకం దారులు కూడా అదే వరుసలో ఆవేదన చెందుతున్నారు. రాత్రికి రాత్రి కోళ్లు మాయమవుతున్నాయని కోళ్ల పెంపకం దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుగ్గిరాల గ్రామంలో పలుచోట్ల ఈ వారంలో కోళ్లు దొంగతనానికి గురి అయ్యాయని పలువురు కోళ్ళ యజమానులు రోడ్డున పడుతున్నారు. రానున్న రెండు మూడు నెలల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఇప్పటి నుండే దొంగలు కోళ్లను ఇళ్లలో నుంచి దొంగిలిస్తున్నారని, తక్షణమే రక్షకబటులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు .మండల గ్రామాల్లో నైట్ బీట్లు నామమాత్రంగా ఉండడం. వలన దొంగలు. బెడద అధికంగా ఉంటుందని ,ఇకనైనా రక్షకబ టులు. రాత్రి సమయాలలో గస్తిని పెంచి, దొంగల. బెడద లేకుండా కాపాడాలంటూ ప్రజలు పదేపదే కోరుకుంటున్నారు.

## 125వ శతాధిక సమ్మేళనంలో కవి ప్రజ్ఞాచారికి సత్కారం



తెనాలిరూరల్,మేజర్ న్యూస్ : ఐఎస్ఓ గుర్తింపు పొందిన అతిపెద్ద అంతర్జాతీయ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ అయిన శ్రీశ్రీ కళావేదిక 125వ శతాధిక సమ్మేళనం నవంబర్ 19 ఆదివారం విజయవాడ గవర్నర్పేట నందలి మాకినేని కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు అధికార భాష సంఘం అధ్యక్షులు విజయబాబు ఆధ్వర్యంలో తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన మహాకవి గుర్రం జాషువా శిష్యులు మధుర కవి నూతక్కి అబ్రహం కుమారుడు సాహితీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారిని శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ శ్రీ కత్తి మండ ప్రతాప్ జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి,జాతీయ కార్యదర్శి గుండాల రాకేష్ బాబు,పూర్ణ ప్రజ్ఞాచారిని జ్ఞాపికతో,దుశాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



తెనాలి, మేజర్ న్యూస్ : దేశంలో ఎస్సీ,ఎస్టీ,బీసీల అభివృద్ధి కొరకు ఆరికంగా వెనుకబడిన వారికి వ్యవసాయ,తదితర లోన్లు ప్రవేశపెట్టి ఎంతోమందికి ఉపయోగపడ్డ మహిళ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చందు సంబశివుడు పేర్కొన్నారు. భారతదేశ మాజీ తొలి మహిళ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన దేశ రూపురేఖలు మర్చివేశారని, దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఆమెకు గుర్తింపు ఉందన్నారు. దేశంలో పేద వర్గాల అభివృద్ధి కొరకు పాటుపడిన ఏకైక మహిళ ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సూర్యశశిధర్,మండల అధ్యక్షుడు బుల్లియ్య,పూర్ణచంద్రరావు,శివకుమార్, స్టీవెన్ బాబు,కోటేశ్వరరావు, కృష్ణ,కొండా రెడ్డి, శ్రీను,పూలే రామ్, వెంకటేశ్వరరావు,శివన్నారాయణ, మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## సందడిగా భరతమాత పూజా దినోత్సవ వేడుకలు




గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ శ్రీ పద్మావతి కల్యాణమండపం వేదికపై ఆదివారం చిన్నారుల సందడి నెలకొంది. సంస్కారభారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భరత మాత పూజా దినోత్సవ పోటీల్లో రెండువేల మంది చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తొలి ఆదివారం విద్యార్థిని విద్యార్థులకు 1వ తరగతి నుండి పదవతరగతి వరకు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విద్యార్థులకు భరత మాత చిత్రమునకు రంగులు వేయుట, వేమన పద్య శతక పద్యముల పోటీలు, ఏకపాత్రాభినయం పోటీలను విశేషంగా నిర్వహించారు. సంస్కారభారతి కార్యవర్గ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సి. హెచ్. మస్తానయ్య జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థుల వందేమాతరం ప్రార్థన గీతంతో పోటీలు ప్రారంభమయ్యాయి.

# ఆత్మకూరు జనసేన కార్యాలయం ప్రారంభం



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం, ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని జనసేన పార్టీ గ్రామ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందచేశారు. ఆత్మకూరు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులుగా కట్టా కృష్ణను నియమించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2014లో ఒక్కడితో మొదలైన పార్టీ జనసేన పార్టీ ఇప్పుడు ఇంతటి ప్రజల ఆదరణ పొంది ప్రజల శ్రేయస్సు కోసం, భావితరాల భవిష్యత్తు కోసం పోరాడుతూ ప్రజలకు అండగా ఉంటున్నారు. 2019లో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆంధ్ర రాష్ట్రాన్ని దోచుకోవడం తప్ప ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ వైసీపీ పార్టీ చేసింది ఏమీ లేదన్నారు. ఇసుక మాఫియా, గంజాయి సరఫరా, కల్తీ మద్యం ఇలా అనేక విధాలుగా ఆంధ్ర రాష్ట్రాన్ని దోచుకోవడం. పోలీస్ సిబ్బందిని వైసీపీ పార్టీ కార్యకర్తల్లాగా పని చేయించుకుంటూ ప్రశ్నించిన వారి మీద అక్రమ కేసులు పెట్టించడం జరుగుతుందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి ఎవరు ఉన్నా సరే ఉమ్మడిగా కలిసి గెలుపు దిశగా పనిచేస్తామని అన్నారు. ఆత్మకూరు గ్రామంలో ఉమ్మడిగా అందరూ కలిసి గ్రామ సమస్యలపై గ్రామ అభివృద్ధి పై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివ రావు, మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు దాసరి శివ నాగేంద్రం, తిరుమలశెట్టి కొండలరావు, ఎంటిఎంసీ మైనార్టీ సెల్ కోఆర్డినేట ర్ షేక్ సుభాని, సాధు చంద్రశేఖర్, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వర రావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, తిరుమలశెట్టి మురళీ కృష్ణ, దాసరి వెంకటేశ్వరరావు, బళ్ళ ఉమామహేశ్వ రావు, తిరుమలశెట్టి నరసింహారావు, మంగళగిరి, తాడేపల్లి మండల కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, జనసైనికులు, ఆత్మకూరు గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

# అవోపా సేవా కార్యక్రమాలు హర్షణీయం - బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా




గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక అరండల్ పేట అవోపా కార్యాలయంలో ఆదివారము ఆర్యవైశ్య ఆఫీషియల్స్ %డ% ప్రొఫిషినల్స్ అసోసియేషన్ (అ.వొ.పా.) అధ్యక్షులు కేవీ బ్రహ్మం అధ్యక్షతన పెన్షన్లు,దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి గుంటూరుజిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పేద వృద్ధులకు పెన్షన్ల పంపిణీ, చలికాలం నేపథ్యంలో వారికి దుప్పట్లు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. అవోపా సేవలు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న అవోపా రాష్ట్ర అధ్యక్షులు తటవర్తి రాంబాబు మాట్లాడుతూ అవోపా ద్వారా పేద,మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత చదువులకు చేయూత నివ్వడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అవోపా నగర కార్యదర్శి వెచ్చా రాధాకృష్ణయ్య,కోశాధికారి మహంకాళి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక దీపారాధనలతో దైదీప్యమానంగా కాకాని శివాలయం





పెదకాకాని మేజర్ న్యూస్ : పరమశివునికి అత్యంత ప్రీతికర కార్తీకమాసము మొదటి ఆదివారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో ఆదివారము వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద భక్తులు పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు నిర్వహించినారు. అనంతరము శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తుల కు ఏ విధమ్కైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ అధికారులు, పాలకమండలి వారు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ ల్కైనులు ద్వారా భక్తుల కు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూల్కైనులు నడిపారు. కార్తీకమాస మొదటి ఆదివారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమా స సందండి నెలకొంది. ఆలయ సహాయ కమీషనరు. శ్రీనివాస రెడ్డి, పాలక మండలి ఛ్కెర్మన్ అమ్మిశెట్టి శివశంక రరావు, సభ్యు లు భక్తులకు ఏ విధమ్కైన అసౌకర్యములు లేకుండా దగ్గరుండి పర్యవేక్షించినారు. ఆలయ శానిటేషన్ విషయమ్కె ఎప్పటికప్పు డు ప్రత్యేక శ్రద్ధ వహించారు. శ్రీ స్వామి వారి నిత్య అన్నప్రసాదము భక్తులు అధిక సంఖ్యలో స్వీకరిం చినారు. ఆలయ ప్రాంగణములో అధిక సంఖ్యలో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించు కొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళముల తో ప్రదక్షణలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. కార్తీకమాస సాయం సంధ్య వేళ అర్చకస్వాములు ప్రత్యేక పూజలు అనంతరము కార్తీక ఆకాశ దీపమును ఏర్పాటు చేసినారు. పోలీసు, ఫైర్, పంచాయితీ శాఖ వారు ఆలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహాయ సహకారములు అందించినా రు. పెదకా కాని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరు సురేష్ బాబు శాంతి భద్రతలను స్వయముగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆదివారము వివిధ సేవా రుసుముల ద్వారా రూ. 2,80,310/-లు, ప్రసాదముల విక్రయము ద్వారా రూ. 1,59,000/-, స్పెషల్ దర్శనము రూ. 1,20,450/-లు, నిత్య అన్నప్రసాద విరాళములు రూ. 66,080/- ఇతర సేవలు అన్నియూ కలుపుకొని రూ. 6,65,900/-లు ఆదాయము వచ్చినదని ఆలయ సహాయకమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్తీకమాస పర్వ దినముల నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వా మి వారి క్షేత్రము నందు భక్తులకు సకల సౌకర్యా లు ఏర్పాటు చేసినట్లు ఆలయానికి విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకొని ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసుకొని శ్రీస్వామి వారికి అభిషేకములు జరిపించుకొనవలసినదిగా దేవస్థాన సహాయకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి యన్.శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలమండలి ఛ్కెర్మన్ అమ్మిశెట్టి శివ శంకరరావు, పాలకమండలి సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

## నేడు స్పందన కార్యక్రమం



గుంటూరు, మేజర్ న్యూస్ : నవంబర్ 20వ తేది సోమవారం ప్రజల నుండి స్థానిక సమస్యలపై అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం జరుగుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంట వరకు లి స్పందన కార్యక్రమం జిఎంసి కౌన్సిల్ హాల్లో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సచివాలయాల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన జరుగుతుందని, స్థానికంగా పరిష్కారం కాని సమస్యల పై కమిషనర్ కి అర్జీలు ఇవ్వవచ్చని తెలిపారు.

# ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం : యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కే జోజయ్య




పొన్నూరు మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుని విస్మరించిన తగ్గిందా ప్రభుత్వం మనుగుట సాగదని ,వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిపోయిందని యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కే జోజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుంటూరు జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం స్థానిక జయమార్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొన్న జోజయ్య మాట్లాడుతూ 50 ఏళ్ల యూటీఎఫ్ ప్రయాణంలో అనేక హక్కులు సాధించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. లీ గ్రూపింగ్ స్కేల్ ఆయన అన్నారు, ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీం, అప్రెంటీస్ రద్దు వంటి చారిత్రాత్మక విజయాల పోరాటం ద్వారానే సాధించుకున్నామని ఆయన అన్నారు ఉద్యమాలు అణచాలని చూసినా అది తాత్కాలికమేనని ఆయన అన్నారు. అన్యాయం పరా కాష్ట కు చేరిన రోజున ఉద్యమంతో పాలకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మరింత పట్టుదలతో ఉద్యమాలు చేయా లని ఆయన పిలుపునిచ్చారు. కౌన్సిల్ సమావేశాలు ఉదయం పతాక ఆవిష్కరణతో ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏఎన్ కుసుమకుమారి ఎస్ టి ఎఫ్ ఐ జెండాను ఆవిష్కరించగా, యూట్యూబ్ జెండాను సీనియర్ నాయకులు మోహన్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. స్థానిక జెఎమ్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నుండి స్థానిక ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో ఉపాధ్యాయుల ఐక్యత, యుటిఎఫ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఐలాండ్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తిరిగి జెఎమ్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ప్రతినిధి గౌరవ అధ్యక్షులు కే శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం మూసివేతకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. అండతో ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను కించపరిచేలా మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. పాత పెన్షన్ ఇస్తామని చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఐక్యతతో యుటిఎఫ్ పోరాటాల ద్వారానే ఉపాధ్యాయుల హక్కులను కాపాడుకుంటామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి ఆదిలక్ష్మి ఎం కళాధర్ జిల్లా గౌరవ అధ్యక్షులు పీవీ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి డి సాయికృష్ణ, కొండపల్లి బావున్నారాయణ అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం సమిష్టి కృషి తోనే విజయం సాధ్యం : ఎమ్మెల్యే రోశయ్య

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : ఉద్యోగుల ఆత్మవిశ్వాసం, సమిష్టి కృషితోనే విజయం సాధ్యమవుతుందని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని తెలగ పాలెం రామ మందిరం లోని కళ్యాణ మండపంలో ఆదివారం కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వన సమారాధన సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సభకు కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చందు వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ ఒక్క అడుగు ముందుకు వేయటం ద్వారానే అనుకున్నది సాధిస్తారు అన్నారు. ప్రయత్నాలు చేయకుండా కూర్చుని చేయాలంటే మంచి ఫలితాలు రావడం అసాధ్యమన్నారు. ఉద్యోగులు ఐక్యతగా ఉంటూ సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ ఉద్యోగులు సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని, సమాజాభివృద్ధికి విశేష కృషి చేయాలన్నారు. పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాపు వర్గీయులు ఐక్యంగా ముందుకు పోవాలన్నారు. విద్యా ద్వారానే పేదరికంను పారద్రోల వచ్చన్నారు. కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో కులాల అభివృద్ధి ఐక్యత ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఆవేశాన్ని పక్కనపెట్టి




ఆలోచన పెంపొందించుకొని కులాన్ని ఉన్నత స్థితికి తీసుకు రావడానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే రోశయ్య అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన కాపు ఉద్యోగుల కు కార్తీక మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. సభకు వల్లంశెట్టి శ్రీధర్ స్వాగతం పలుకుగా, నాగమల్లేశ్వరరావు వందన సమర్పణ చేశారు. ఈ సభలో కాపు నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, వేజెండ్ల పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివ రావు,ఏపీ కాపు ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివా సరావు, పొన్నూరు ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కొండపల్లి ప్రసాదరావు, కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు, కాపు నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ సాహితీ సంబరాలలో కవి మండే సుబ్రహ్మణ్యం కు ఘన సత్కారం



పొన్నూరు మేజర్ న్యూస్ : విజయవాడ లోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నిర్వహించిన 125వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం లో పొన్నూరు లోని శ్రీ చైతన్య స్కూల్ నందు తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మండే సుబ్రహ్మణ్యం పాల్గొని , స్వీయ కవితా పఠనం గావించి, ఆహుత సాహితీవేత్తల ప్రశంసలను అందుకున్న మండే సుబ్రహ్మణ్యం ను శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షులు, పూర్వ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్, కళారత్న డా. కత్తిమండ ప్రతాప్ , ప్రస్తుత రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ శ్రీమతి పిల్లంగొళ్ళ శ్రీ లక్ష్మి, మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మహాకవి శ్రీనాధుని వంశీయులు కావూరి శ్రీనివాస్ శర్మ మరియు శ్రీశ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి రమావతీ తదితరుల సమక్షంలో దుస్సాలువ, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, పూలదండతో సంప్రదాయ రీతిలో ఘనంగా కవి సత్కారం చేసి, అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ భాషా ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఆయనను అభినందించారు.

# లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయడమే లక్ష్యం

పెదకాకాని మేజర్ న్యూస్ : సామాజిక స్పృహతో ప్రతి ఒక్కరికి సహాయం అందించాలని లక్ష్యంతో ఏర్పాటైన ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316 హెచ్ సేవలను విస్తృతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ డాక్టర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు ఆదివారం జరిగిన తొలి క్యాబినెట్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316 హెచ్ ఆధ్వర్యంలో కొత్త క్లబ్బు ఏర్పాటు చేయడం సభ్యులను చేర్చడం క్లబ్ సేవలను విస్తృతం చేయడం లక్ష్యాలుగా పెట్టుకున్నట్లు తెలిపారు క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు ఆమె తెలిపారు కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం కృపానందం డిస్ట్రిక్ట్ సెక్రటరీ హుస్సేన్ ట్రెజరర్ పరమేశ్వరరావు డిజిట్ క్యాబినెట్ మెంబర్లు జోన్ చైర్ పర్సన్ లు రీజియన్ చైర్ పర్సన్ లు పాల్గొన్నారు




# అభివృద్ధిని గాలికి వదిలేసిన వైకాపా ప్రభుత్వం



పెదకాకాని మేజర్ న్యూస్ : ఒక్కసారి అవకాశం ఇవ్వమని ప్రజల నెత్తి మీద చెయ్యి పెట్టి కోరిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో విధ్వంసకరపాలన కొనసాగిస్తూ రాష్ట్రం నుండి అభివృద్ధిని ప్రారదోలారని పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ అన్నారు ప్రతిపక్షం పై కక్ష తీర్చుకోవడమే లక్ష్యంగా ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టుల పర్వం కొనసాగిస్తూ పైశాచిక ఆనందాన్ని ముఖ్యమంత్రి పొందుతున్నారని ఆయన ఆరోపించారు ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ మండల జనసేన పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో గుంతల ఏపీకి దారేది కార్యక్రమంలో భాగంగా ఉప్పలపాడు గ్రామం నుండి గోళ్ళమడి నంబూరు గ్రామాల మీదుగా కాజా చేరుకునే రహదారిని పరిశీలించడం జరిగింది తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పల్లె పల్లెకు గ్రామ గ్రామానికి రహదారులు నిర్మించి వాటి సంరక్షణకు చర్యలు చేపడితే వైకాపా ప్రభుత్వం వచ్చి 41/2 ఏళ్ళు అవుతున్న గుంతలు పడ్డ రహదారులపై బొచ్చ మట్టి వేసిన పాపాన పోలేదని ప్రజలు రోడ్లు సరిలేగా అవస్థలు పడుతుంటే మంత్రులు జగనన్న రాజ్యంలో ప్రజలకు కష్టాలే లేవని యాత్రలు చేస్తున్నారని ఆరోపించారు చిత్తశుద్ధి ఉంటే మంత్రులు గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లపై తమ పాదయాత్రను కొనసాగించాలని అప్పటికైనా రోడ్ల దుస్థితి వాళ్ళకి వాళ్ళకు అర్థమవుతుందని ఆయన అన్నారు జనసేన పార్టీ మండల అధ్యక్షులు వీరేళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అరాచక వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మరికొంత కాలానికి విధ్వంసక ప్రభుత్వం నుండి ప్రజలకు విముక్తి కలుగుతుందని పేర్కొన్నారు జనసేన పార్టీ నాయకులు మార్కండేయులు మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ప్రజలు మౌలిక వసతులు లేక విపరీతమైన అవస్థలు పడుతున్నారని ప్రచార ఆర్భాటాలకి పరిమితమైన వైకాపా ప్రభుత్వం ప్రజలను పట్టించుకునే స్థితిలో లేదని అన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గాంధీ పార్క్ లో అవినీతి జరగలేదని మీ ఇష్ట దైవ సాక్షిగా ప్రమాణం చేయగలర



గుంటూరు, మేజర్ న్యూస్: రెండవ రోజు అద్వానా స్థితిలో ఉన్న రోడ్లపై టిడిపి గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్, జనసేన సమన్వయ కమిటీ ఇన్చార్జ్ నేరెళ్ల సురేష్ ఆధ్వర్యంలో స్థానిక పొన్నూరు రోడ్లో మంచి నీళ్ల ట్యాంకులు వద్ద అద్వానంగా ఉన్న రోడ్ల దగ్గర వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేసిన టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఘనకార్యం చేశారని చెప్పి జగన్మోహన్ రెడ్డి గారి అవసరం ఉందో ఒక్కసారి రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి, రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చినందుకా రాష్ట్రానికి సంజీవినిగా ఉన్నటువంటి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయనందుకా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గాలికి వదిలేసినందుకు లేకపోతే అభివృద్ధికి సూచిక ఉన్నటువంటి అమరావతిని నాశనం చేయడానికా, దేనికి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు యల్లావుల అశోక్, ముప్పవరపు భారతి, పోతురాజు సమత, ఉస్మాన్, జమీర్, కరీముల్లా, రఫీ, కొనకల్ల సత్యం, శ్రీను నాయక్, కొత్తూరు వెంకట్, మహంకాళి నరసింహారావు, పద్మావతి,గుడిపల్లి వాణి, ముప్వా శైలజ, ఖలీల్, నరేంద్ర, ఖలీల్, ఉప్పుటూరు వెంకటేష్, బట్ట రాజా, అన్వర్,ఫరూక్. జనసేన నాయకులు:- ఆళ్లహరి, సోమిశెట్టి నవీన్, చిరంజీవి, శ్రీ సోమి ఉదయ్ కుమార్, సుధా నాగరాజు, తోటకార్తీక్, జనగాం మల్లేశ్వరి, బొమ్మ కంటి కవిత, అయూబ్ ఖాన్, మహమ్మద్ భాషా, గడదాసు అరుణ, సేలం మోహన్, నెల్లూరు రాజేష్, బందెల నవీన్ బాబు, పులిగడ్డ గోపి, మహంకాళి శ్రీనివాసరావు, బొందిలి నాగేంద్ర సింగ్, ఫణి కుమార్ శర్మ, మరియు వీర మహిళలు శ్రీ ఆశ, పాకనాటి రమాదేవి, మరియు పలు డివిజన్లో అధ్యక్షులు, గద్దం రోశయ్య, పులిగడ్డ నాగేశ్వరరావు, జడ సురేష్, ఏడుకొండలు, తోటపల్లి శాంతి కుమార్, షేక్ రజాక్, మాధవ్ శేఖర్, గుంప్రెడ్డి అనిల్, పసుపులేటి నరేష్, గాజుల రమేష్, సయ్యద్ షర్ఫుద్దీన్, టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

దాచేపల్లి, మేజర్‌న్యూస్: భారతదేశ తొలిమహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దాచేపల్లి నగర పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ 106వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ మాట్లాడుతూ భారతదేశంలో ప్రధానమంత్రి పదవి స్వీకరించిన తొలి మహిళాప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఈమె నాయకత్వంలో 1967లో జూన్లో ఢిల్లీలో జరిగిన ఏఐసీసీ సమావేశం లో పది అంశాల కార్యక్రమాన్ని రూపొందించి అందులో బ్యాంకుల జాతీయ కరణ భూ సంస్కరణలు రాజభరణాలు రద్దు వంటి ముఖ్య నిర్ణయాలు తీసుకొని 1971లో లోక్ సభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో లోక్సభలోని 521 స్థానాల్లో ఇందిరాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి 350 స్థానాలు సాధించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమైనది బంగ్లాదేశ్ యుద్ధం జరిగినప్పుడు ఇందిరాగాంధీ మన దేశానికి మహా విజయాన్ని సాధించి పెట్టారు అటు తర్వాత వచ్చిన ఆర్థిక సంక్షోభం నుంచి ఆమె నాయకత్వం దేశాన్ని గట్టి ఎక్కించింది ఆమెను విపరీతంగా విమర్శించే జన సంఘం కూడా ఆ రోజుల్లో ఆమె కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కాదని పార్టీలకు మార్గాలకు అతీతంగా మొత్తం దేశానికే ఆమె నాయకురాలని అభివర్ణించటం జరిగింది. భారతదేశాన్ని 16 సంవత్సరాలు పాలించిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 1984 అక్టోబర్ 31న దారుణ హత్యకు గురవడం జరిగింది ఆమె మరణం జాతి సమైక్యతకు కాంగ్రెస్ చెల్లించిన అతి భారీ మూల్యం ఇందిరా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్కు కొత్త రూపము లభించింది. ఇందిరా గాంధీ ధైర్యానికి స్థైర్యానికి సాహసానికి ప్రత్యేకంగా నిలిచిన వ్యక్తి శ్రీమతి ఇందిరాగాంధీ ఆమె తన అసమానత చైతన్యవంతమైన నాయకత్వంతో భారతదేశం ఆసియా ఖండంలోనే అత్యంత శక్తివంతమైన రాజ్యాంగ నిలిచింది ఆహార రంగంలో దేశం స్వయం సమృద్ధిని సాధించి అంతరిక్ష యానంలోనూ అను శక్తితోను భారతదేశం ఆమె నాయకత్వంలో అద్భుత విజయాలను సాధించి ప్రపంచంలోనే ఆరవ స్థానాన్ని పొందిన ఘనత ను సాధించి పెట్టిన ఘనత శ్రీమతి ఇందిరాగాంధీ స్వాతంత్రం కోసం నిరంతరం రాజీలేని పోరాటం జరిపి జరిపింది ఆకలి బాధకు దారిద్రానికి పేదతనానికి దోపిడీకి దురాక్రమనకు యువకులకు వ్యతిరేకంగా కృతనిత్యం తో విరోచితంగా పోరాడిన మహోన్నత రాజనీతి గునురాలు శ్రీమతి ఇందిరా గాంధీ ఆమె ఆలోచన కార్యాచరణ భారతదేశాన్ని కాక మొత్తం ప్రపంచాన్ని ఆకర్షించాయి. ఇందిరాగాంధీ పరిపాలన ఈ సందర్భంగా ఆమెను స్మరించుకుంటూ నివాళులర్పించారు.

# 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది'





గురజాల, మేజర్‌న్యూస్: గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది అంటూ, టిడిపి జనసేన సంయుక్త ఆధ్వర్యంలో గురజాల పట్టణంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు మాట్లాడుతూ సొంత చెల్లి షర్మిల ముఖ్యమంత్రి ఎవరైనా కావచ్చు దొంగ ముఖ్యమంత్రి కాకూడదు అనే, నినాదంతో అలా మాట్లాడుతున్నారంటే రాష్ట్ర ప్రజలకు గమనించాలని కోరారు. తెలంగాణలో కేసీఆర్ సింగల్ రోడ్డు ఉంటే ఆంధ్ర, డబుల్ రోడ్డు ఉంటే తెలంగాణ అనే వివాదాస్పతమైన వ్యాఖ్యలు చేసినప్పుడే ఆంధ్ర పరువు పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న టిడిపి జనసేన సంయుక్త ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రహదారులను డెవలప్ చేస్తామని ఆయన తెలిపారు. టిడిపి పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి జనసేన పిలుపుమేరకు రోడ్లపై గుంతల కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన అన్నారు. భవిష్యత్తులో యరపతినేని శ్రీనివాస్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకొని నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేనజిల్లా కార్యదర్శి బడిదల శ్రీనివాసరావు,మండల అధ్యక్షులు నరసింహారావు, 18వ వార్డు కౌన్సిలర్ కళ్యాణ్ ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుమర్తి మణి, టిడిపి నాయకులు శరమాల హనుమంతరావు, పోటు నాగేశ్వరావు, అడపా మల్లయ్య, దావీదు నజీమున్‌తో పాటుగా ఇరు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

**మాచవరంలో...**

జనసేన తెలుగుదేశం పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంలో బాగంగా ఆదివారం మాచవరం మండలంలోని మల్లవోలు మాచవరం గ్రామాల రోడ్లపై టిడిపి జనసేన సమీకతంగా నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జనసేన, టిడిపి, నాయకులు మాట్లాడుతూ, వైసీపీ నాయకులకు దోచుకోవడం, దాచుకోవడం, పంచుకోవటం, తప్ప,అభివృధి అనేది తెలియదని ,పక్క రాష్ట్ర సీఎంలు సైతం ఆంధ్ర ప్రదేశ్ రోడ్ల గురించి హేళన చేయటం, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పని తీరును గుర్తు చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్పి, ఇంటికి పంపడానికి రెడీగా ఉన్నారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో.. జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఈనెల 21న పోలీస్‌స్టేషన్‌లో ఆటోలు బైకులు వేలం

మాచవరం మేజర్‌న్యూస్: ఈనెల 21 తేదీ ఉదయం 10 గంటలకు పిడుగురాళ్ల మండలం మాచవరం పోలీస్ స్టేషన్‌లో రెండు ఆటోలు 9బైకులు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎస్సై సమీర్ భాష శనివారం తెలిపారు.

ఈవిధ కేసుల్లో పట్టుబడ్డ ఈ వాహనాలను మంగళవారం వేలంపాట నిర్వహించి తగిన రసీదు అందజేస్తామని హేలంపాటలో పాల్గొనే వారు ఉదయం 9గంటలకు మాచవరం పోలీస్ స్టేషన్ లో తమ పేరును నమోదు చేసుకోవాలని ఎస్ఐ సూచించారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన






గురజాల, మేజర్‌న్యూస్: చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని గుంటూరు జిల్లా వారు, జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురజాల పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్ నందు ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరమును గురజాలకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జి. మధుకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరం నందు కంటి సమస్యలతో బాధపడుతున్న 421మంది రోగులకు కంటి పరీక్షలతో పాటుగా బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి వీరిలో 220 మంది రోగులను కంటి శుక్లముల శస్త్ర చికిత్సల నిమిత్తం పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఈ శిబిరంలో శంకర కంటి ఆసుపత్రి చెందిన కంటి వైద్య నిపుణులు వైద్యులు డాక్టర్ సోనాలి బెహరా, డాక్టర్ దీక్ష గుప్తా, చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్, బండారు చిరంజీవి, చల్లగుండ్ల నాగేశ్వరరావు, అక్కినపల్లి సైదులు, గూడూరి జానకిరామ్, తన్నేటి బుజ్జిబాబు, సూదిరెడ్డి చిన్నలక్ష్మయ్య, చల్లగుండ్ల రామకృష్ణ, చల్లా శ్రీకాంత్ గార్లు పాల్గొన్నారు. వీరితో పాటుగా శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ సైదులు, పారామెడికల్ స్టాప్ వాగ్దేవి కళాశాలకు చెందిన విద్యార్థులు, గురజాల పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన యువత పాల్గొని తమ వంతుగా స్వచ్ఛందంగా సేవలందించారు.





విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను. ఆసక్తిగల వారు ఈ నెల 20వ తేదీలోగా ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు. లేదా ఫోన్ ద్వారా సంప్రదించగలరు.

1. నరసరావుపేట 2. నరసరావుపేట కలెక్టరేట్
3. బెల్లంకొండ 4. కారంపూడి రూరల్
5. ముప్పాళ్ళ 6. గురజాల రూరల్

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం, శశి కాంప్లెక్సు,
2వ అంతస్తు, సిరి డెంటల్ హాస్పటల్ వద్ద, నరసరావుపేట.
సెల్ : 9849996624, 9985646999

# పేద ప్రజల ఆరాధ్య దైవం ఇందిరమ్మ



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: గరీబీ హటావో నినాదంతో దేశం నుండి పేదరికాన్ని పారద్రోలాలని ఇందిరా గాంధీ కంకణం ధరిస్తే నేటి పాలకులు పేదరికాన్ని జయించలేక పేదలను పారద్రోలాలని చూస్తున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ ఆదివారం స్థానిక ఇందిరా భవన్లో అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మద్దుమాల ప్రసన్నాంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఆహారము దొరక అలమటి స్తున్న పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టాలి, అన్న ధాన్యాలు పండించే అన్నదాతలను ఆదుకోవాలనే లక్ష్యంతో హరిత విప్లవ సాధనకు కృషి చేశారని తద్వారా భారతదేశం ధాన్యాదారంగా మారిందని అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న మాట్లాడుతూ పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాల ప్రజానీకానికి తాను తీసుకున్న కార్యక్రమాల ద్వారా ఇందిరాగాంధీ ఆరాధ్య దైవంగా నిలిచారని అన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చేరెడ్డి శ్రీరాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ సంచారజాతుల విభాగం అధ్యక్షుడు నటరాజ్ వెంకటేష్ తేవర్, మైనారిటీ సెల్అధ్యక్షులు షేక్ నస్రుద్దీన్, కాంగ్రెస్ పార్టీ బీసీపీభాగం నాయకులు కోవూరు రాజా పెదలంక వెంకటే శ్వర్లు, యువజన కాంగ్రెస్ ఉపాధ్య క్షుడు అన్నపురెడ్డి ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్, చిలకా నాగరాజు జొన్నల రాజశేఖర్ రెడ్డి షేక్ సుభాని, మహిళా కాంగ్రెస్ నాయకులు ఆర్.లక్ష్మి, సి హెచ్ పద్మజ, దీప్తి, మైనారిటీ నాయకులు షేక్ మహమ్మద్ రఫీ, చిట్టా పురంబుడే, షేక్ బాజీ, సి.హెచ్. హను మంతరావు, ఎన్ ఏసుదాసు, మిరి యాల వెంకటరత్నం, సుంకర హరి బాబు,దాసరి శ్యాంబాబు, రాష్ట్రస్థాయి పౌరాణిక రంగస్థల కళాకారులు ఆర్ వి సుబ్బారావు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## 82వ నిత్యా వసర వితరణ




వినుకొండ మేజర్‌న్యూస్: ప్రతి నెలా ఆర్థికముగా వెనుకబడిన బ్రాహ్మణ కుటుంబ ములను వినుకొండ బ్రాహ్మణ సేవా సమితి ఆదుకొనే దిశలో భాగముగా ఆదివారం జీవి. మాధవరావు కార్యాలయము నందు 8 నిరుపేద బ్రాహ్మణ కుటుంబములకు బియ్యం, నూతన వస్త్రములు అందజేశారు. కార్యక్రమంనకు విశిష్టఅతి థులుగా రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు నాగరాజు రామరాజు, ప్రధానకార్యదర్శి జి .వాసు దేవరావు, కార్యనిర్వహణ అధ్యక్షులు ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్, పసుపుల మురళి కృష్ణలను మెమెంటో ,శాలువా లతో ఘనంగా సత్కరించారు. 8 పేద కుటుంబ ములకు బియ్యం, నూతన వస్త్రములు అందజేశారు. తదనంతరం ఎక్కువ సార్లు సహాయ సహకారములు అందించినఅప్పరాజు నాగేశ్వర రావు, దారా రామ మూర్తి, మాదిరాజు నాగేశ్వర రావు లకు మొమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో మెడల్



వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ క్రీడాకారుడు షేక్ అబ్దుల్లా ఆదివారం విజయవాడ మారథాన్ వారు జింఖానా గ్రౌండ్ లో నిర్వహించిన పరుగు పందెం పోటీలలో 21 కిలోమీటర్ పరుగు పందెం లక్ష్యాన్ని 1:27 నిమిషాలలో పూర్తి చేసి పార్టిసిపేషన్ మెడల్ సాధించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా త్వరలో జరగబోయే పలు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనబోతున్నట్లు తెలిపారు. క్రీడాకారుడు అబ్దుల్లాను పట్టణంలోని పలువురు ప్రముఖులు అభినందించారు.

## నూతన బ్రాహ్మణ సామాజిక భవనం స్థాపన



చిలకలూరిపేట రూరల్ మేజర్‌న్యూస్: పట్టణంలోని పెద్ద అయ్యప్పస్వామి గుడి ఎదురుగా ఆదిత్య బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న బ్రాహ్మణ సామాజిక భవనం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న విడదల గోపి, కరణం సి.హెచ్ విజయకుమార్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షుడు విడదల కమలేంద్ర,జేసియస్ కన్వీనర్ తోట బ్రహ్మస్వాములు, రాష్ట్ర 15వ ఆర్థిక సంఘ సభ్యులు వడితే కోట నాయక్, తోట బ్రహ్మస్వాములు,బేరింగ్ మౌలాలి మరియు పలువురు. పార్టీ నాయకులు.

## దీక్ష స్వాములకు జీవి సద్ది ఏర్పాటు

వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణంలోనిమార్కాపురం రోడ్డులో శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు మాల ధరించిన దీక్ష స్వాములు అందరికీ సద్ది ఏర్పాటు చేసిన పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జీ.వి ఆంజనేయులు శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ లీలావతి లు.వారిని కమిటీ సభ్యులు ఘనంగ సత్కరించారు.

## ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన కల్వరి మహిమ చర్చి



బొల్లాపల్లి మేజర్‌న్యూస్: మండల పరిధిలో సరికొండ పాలెం ఎస్ సి కాలనీ లోని కల్వరి మహిమ ప్రార్థన మందిరం ఆదివారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదం లో రెండు లక్షల నష్టం జరిగినట్లు సంఘంకాపరి తనం చింతల ప్రభుదాస్ తెలిపారు. సంఘస్థులు మాట్లాడుతూ ఆదివారం తెల్లవారుజామునచూసే సమయానికే పూర్తిగా మందిరం తగలబడిపోయిందని ఏమిమిగలలేదని ఆదివారం ఆరాధన చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తెలిపారు. మందిరంలోని బైబిల్ లు,మూడు ఏంపిల్ ఫైర్, స్పీకర్‌లు, మైక్‌లు, ఫ్యాన్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయాయన్నారు. సమాచారం తెలుసుకున్న అల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి) నాయకులు ప్రమాదస్థలాన్ని సందర్శించి ఆర్థికసహాయం అందించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చి ప్రార్థనచేశారు.అగ్ని ప్రమాదం లో నష్టపోయిన సంఘస్థులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బొల్లాపల్లి మండల ఏఐసిసి కార్యదర్శిదేవరాజ్ నాయక్ అందించారు.సందర్శించిన వారిలో ఏఐసిసి నాయకులు రోషన్‌కుమార్, డేవిడ్, యేసురాజు, బుజ్జిబాబు, దేవరాజు, మరియ దాసు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు విడుదల గోపీనాథ్ మార్కెట్ యార్డ్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్

చిలకలూరిపేట మేజర్‌న్యూస్: కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆదివారం చిలకలూరిపేట పట్టణం పోలిరెడ్డి పాలెం లోని శ్రీ సిద్ధి,బుద్ధి సమేత విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన కార్తీక వనసమారాధనలో విడదల గోపి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,మార్కెట్ యార్డ్‌చైర్మన్ రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షులు విడదల కమలేంద్ర, జేసియస్ కన్వీనర్ తోట బ్రహ్మస్వాములు, రాష్ట్ర 15వ ఆర్థిక సంఘసభ్యులు వడితే కోటనాయక్, బేరింగ్ మౌలాలి, యాదాల సుజాత,తాళ్ల అంజిరెడ్డి, తియ్యగూర అంజిరెడ్డి,బాణవత్ అంజిబాబు నాయక్, యాదాల శ్రీను, దేవిశెట్టి శ్రీను పలువురు పాల్గొన్నారు.

## ఐనవోలు యస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ నారాయణరెడ్డి



నూజండ్ల మేజర్‌న్యూస్: మండలంలోని అయినవోలు పోలీస్ స్టేషన్ యస్‌ఐగా లక్ష్మీ నారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో బాగంగా ఇక్కడ పని చేస్తున్న అనిల్ కుమార్ బదిలీ పై వెళ్లారు. ఈయన స్థానంలో లక్ష్మీ నారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.లక్ష్మి నారాయణ రెడ్డి గతంలో వినుకొండ, ఫిరంగిపురం, జి.ముప్పాళ్ళ, మాచవరం స్టేషన్ లలో విధులు నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన యస్‌ఐ ను సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్‌ను ఉపసంహరించుకోవాలి:ఏఐవైఎఫ్

చిలకలూరిపేట రూరల్ మేజర్ న్యూస్: వేలూరు గ్రామ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీపీఐ నాయకులు తాళ్లూరి బాబురావు, షేక్ సుభాని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 450 కరువు మండలాలు ఉంటే కేవలం 40 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా వైసీపీ ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవ చేశారు. పల్నాడు, కోనసీమ ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాల్లో భూములు ఎడారులుగా మారుతున్న వైనం వైసీపీ ప్రభుత్వానికి గానీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి గానీ కనిపించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంత తిరుపతయ్య, గ్రామ సీపీఐ కార్యదర్శి కందిమళ్ళ వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి సౌటుపల్లి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ యడవల్లి నాగేశ్వరరావు, నాయకులు ఎలిక శ్రీనివాసరావు, సయ్యద్ నానా, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడిపి నుండి వైసీపీలో చేరిక



శావల్యాపురం మేజర్‌న్యూస్: మండలంలోని శానం పూడి గ్రామంలో తెలుగదేశం పార్టీ నుంచి వై.యస్. ఆర్.కాంగ్రెస్ పార్టీలోకి సుమారు 20కుటుంబాలు జాయిన్ అయిన సంద్భంగా వారికి వైసీపీ పార్టీ కండువాలు కప్పిపార్టీలోకి వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆహ్వానించారు.

## సాటి మనిషికి సాయపడే గొప్ప సంకల్పంతో "సంకల్ప సేవ సమితి"



వినుకొండ మేజర్‌న్యూస్: సమాజంలో నిరాదరణకు గురైన వారు, అనాథ వృద్ధులు, చిన్నారులు , పేదవారు, బధిరులు, నిస్సహాయులను ఆదుకోవాలనే సదుద్దేశంతో నియోజకవర్గంలోని ఔత్సాహిక యువతను కలుపుకొని సేవా మార్గంలో నడిచే విధంగా సాటి మనిషికి సాయపడే గొప్ప సంకల్పంతో నూతనంగా "సంకల్ప సేవ సమితి" అనే సంస్థను స్థాపించామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ జానీ భాష(జిమ్ జానీ) అన్నారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని కావున నియోజకవర్గంలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. సంకల్ప సేవా సమితి గౌరవ అధ్యక్షులుగా గురజాల వెంకటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది షేక్ సిద్దయ్య, జాయింట్ సెక్రటరీగా షేక్ అక్బర్ బాషా, ట్రెజరర్‌గా కొండా శ్రావణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా కార్యవర్గ సభ్యులుగా మరి కొంతమందిని తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో ప్రతిపాటి పుల్లారావు

చిలకలూరిపేట మేజర్‌న్యూస్: పోలిరెడ్డిపాలెం, వినాయకస్వామి గుడిలో ఆదివారం ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు , జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోటరాజ రమేష్ .చిలకలూరిపేట పట్టణం, పోలిరెడ్డి పాలెంలో శ్రీ సిద్ధి బుద్ధి సమేత విఘ్నేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం కార్తీక వన భోజనాలకు దేవస్థానం కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, జనసేన సమన్వయకర్త తోట రాజ రమేష్ ని ప్రత్యేక పూజ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ జంగా వినాయక రావు, 38వ వార్డు కౌన్సిలర్ జంగా సుజాత, ఆరికట్ల భూలక్ష్మి, 38వ వార్డు ప్రధాన కార్యదర్శి నాగుల్ మీరావలి, దాసరి మాధవి, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్, సాంబ, సూర్య, పసుపులేటి సాయి, వెంకటస్వామి, సాయి బుజ్జి, వీర మహిళలు పెద్దింటి సుమలత, ప్రసన్నలక్ష్మి తదిరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు

ఈపూరు మేజర్‌న్యూస్:జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఈపూరు గ్రంథాలయ శాఖలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా హైస్కూల్ ఉపాధ్యాయురాలు ఈ కార్యక్రమంలో పాల్గొని తొలత ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు జి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.